స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 186 • హైదరాబాద్ గురువారం 19-7-1962 • 4 పేజీలు 7 నయాపైసలు

వారాంతానికి శ్రీ మీనన్ జెనీవా రాక

జెనీవా, జులై 18

జెనీవాలో సమావేశమౌతున్న లావోస్ అంతర్జాతీయ సమావేశములో నేడు లావోస్ తాటస్థ్యాన్ని నిర్ధారించే రెండు భాగాలు ఆమోదింపబడినట్లు ప్రకటించారు- లావోస్ శాంతి-తాటస్థ్య సంధిపై సంతకం చేయడానికి భారత రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్ ఈ వారాంతానికి ఇక్కడికి వస్తారనుకుంటున్నారు- సమావేశంలో పాల్గొంటున్న 17 రాజ్యాల ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలుంచాలి- భారత విదేశ వ్యవహారాల వ్యాయ సలహాదారు డా॥ కె- కృష్ణా రావు కూడా రాగలరు-

హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ కి లాభాలు

న్యూఢిల్లీ, జులై 18: ప్రభుత్వ నిర్వహణలోని హిందూస్థాన్ యంత్రపరికరాల కర్మాగారం 1961-62 లో 127.59 లక్షల లాభం పొందినట్లు వార్షిక నివేదికలో తెలుపబడింది. మొత్తం 1261 యంత్రాలు ఇక్కడ తయారయ్యాయనీ ఎక్కువ జర్మనీ, స్విట్జర్లండ్ లకు కూడా ఎగుమతులు జరిగాయనీ పేర్కొనబడింది. 1961 జులైలో రెండో ఫ్యాక్టరీ ప్రారంభించారు. 10 కోట్ల ఖర్చుతో త్వరలోనే పంజాబ్‌లోని సింఖోర్ వద్ద మూడో ఫ్యాక్టరీ ఏర్పరుస్తారట-

నదీజలాలపై హక్కులను రాష్ట్రం వదులుకోబోదని శ్రీ ఎ. సి.

ముఖ్యమంత్రిస్థాయిలో వివాదం పరిష్కారంకావాలన్న మైసూర్ దృక్పథానికి ఆహ్వానం

ధైర్యం దృఢ నిర్ణయం చూపాలని

శ్రీ తెన్నేటి అభ్యర్థన

పొరుగురాష్ట్రాలకు జలాన్ని ఇప్పటినుండే వాడుకోనివ్వాలని మద్రాసుమంత్రి వాదం

హైద్రాబాదు, జులై 18

నదీజలాల సమస్యపై 1951 ఒప్పందాన్ని నిర్లక్ష్య పరచరాదని రాష్ట్రాల పునర్విభజన దృష్ట్యా కొన్ని నర్దుబాట్లకు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప సూచించినట్లు ముఖ్యమంత్రులు సమావేశమై నిర్ణయాలు తీసుకోవచ్చునని నేడు ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ప్రకటించారు. పోచంపాడు ప్రాజెక్టుప్రాధాన్యాన్ని పేర్కొంటూ ఆయన గుల్జారీలాల్ కమీషన్ నివేదికతో సంబంధములేని శ్రీశైలం ప్రాజెక్టును అపడం ఘోరమైన జాతీయ దుర్వ్యయంవంటిదన్నారు.

రాష్ట్ర శాసనసభలో నేడు శ్రీ ఎ సి సుబ్బారెడ్డి ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖ పద్దుల్ని ప్రవేశపెట్టారు.

వచ్చేవారంలో ఢిల్లీలో ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీ సి ఎం త్రివేది ఆంధ్ర-ఒరిస్సాల ముఖ్యమంత్రులు సమావేశమైనప్పుడు నీలేరు ప్రాజెక్టు వివాదం పరిష్కారం కాగలదని ఆయన ఆశించారు తెలంగాణాకు పోచంపాడు ప్రాజెక్టు అవశ్యకతను వివరిస్తూ శ్రీ ఎ. సి. నదీజలాల సమస్య ఎలాఉన్నా 1951 ఒప్పందానికి ముందే మంజూరైన గోదావరి ఉత్తర కాలువ పథకం ప్రకారం 68 వేల మిలియన్ ఘనపుటడుగుల నీటి వినియోగానికాశం ఉండగా ప్రస్తుతం ఈ ప్రాజెక్టుద్వారా 41 వేల మిలియన్ ఘనపుటడుగుల గోదావరి నీరు మాత్రమే వినియోగమౌతుందన్నారు. అదనంగా 10 లక్షల ఎకరాలసాగు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేటాయింపు కాక రెండోప్రణాళికలో మిగిలిపోయి ఉన్న వాటితో పాటు మూడోప్రణాళికలో పూర్తి కావలసిన ఇరిగేషన్ ప్రాజెక్టులకై 81 28 కోట్లు కేటాయించబడిందని వీటిద్వారా 6 21 లక్షల ఎకరాలు అదనముగా సేద్యానికి వస్తాయని శ్రీ ఎ- సి తెలిపారు- మైనర్ ఇరిగేషన్ పథకాలకై 12 న్నర కోట్లు ఉంచబడ్డాయన్నారు- వీటిక్రింద 4-61 లక్షల ఎకరాలు సాగుకు వస్తాయట- ఈ మొత్తం ధనం వాడకమైపోతే రుదిరెండేళ్ళలోను మైనర్ ఇరిగేషన్ పథకాలకై కేంద్రం అదనముగా ధనం ఇస్తానన్నట్లు మంత్రి వివరించారు-

విద్యుచ్ఛక్తి వినియోగస్థితి

జలవిద్యుదుత్పత్తికై కృష్ణానీరు వంటివనరులు ధర్మల్ విద్యుదుత్పత్తికై బొగ్గుగనులున్నప్పటికీ అణుధార్మిక విద్యుదుత్పత్తిలో వెనుకబడి ఉన్నదని ప్రణాళికలోని పథకాలన్నీ అమలులోకివస్తే రెండో ప్రణాళికలోని 15 యూనిట్లతలసరి విద్యుత్ మూడో ప్రణాళికాంతానికి 40 యూనిట్లు కాగలదనీ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వివరించారు.

శ్రీ తెన్నేటి అభ్యర్థన

1951 ఒప్పందం ద్వారా లభించిన హక్కులనువదిలకించడానికి రాష్ట్ర ప్రభుత్వము ధైర్యాన్ని దృఢనిశ్చయాన్ని ప్రదర్శించ గలదని ఆశిస్తున్నానని ఇరిగేషన్ పద్దుపై చర్చను ప్రారంభిస్తూ ప్రజాపార్టీనాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

నదీజలాల వివాదం ముఖ్యమంత్రుల స్థాయిలో పరిష్కారం చేసుకోవచ్చునన్న మైసూరు ముఖ్యమంత్రి దృక్పథాన్నే మహారాష్ట్ర ముఖ్యమంత్రికూడా కలిగిఉంటే సమస్య పరిష్కారానికే కాక జాతీయ సమైక్యతకు కూడా ప్రయోజనకరమౌతుందని శ్రీ తెన్నేటి అన్నారు-

ఇటీవల హైద్రాబాదులో జరిగిన ఇరిగేషన్ సెమినార్‌లో మహారాష్ట్ర మైసూరు ఒరిస్సా ఇరిగేషన్ మంత్రులు హాజరయి ఉండగా గోదావరి ప్రాజెక్టు సోమవారంనాడు ఎరిపై అన్ని ప్రాజెక్టులూ కట్టినప్పటికి మిగులునీరు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చెప్పిఉండడం రాష్ట్ర ప్రయోజనాలకు దోహద పడదని ఆయన ఆక్షేపించారు- 1951 ఒప్పందానికి కట్టుబడి ఉండాలని మైసూరు మహారాష్ట్రాలకు ప్రధాన మంత్రిగాని కేంద్ర ప్రభుత్వంగాని సలహా ఇవ్వకపోవడంవల్ల కూడా శ్రీ తెన్నేటివిచారం వ్యక్తపరిచారు- ఈ నదీజలాల వివాదంలో మద్రాసుకు కూడా భాగస్వామ్యాన్ని కేంద్రం కల్పించినప్పుడే రాష్ట్ర ప్రభుత్వము నిరసనమ తెలుప నందుకాయిన విమర్శించారు- ఢిల్లీ సమావేశంలో నీలేరు ప్రాజెక్టువల్లగల ఆంధ్ర హక్కులను కోల్పోవడం జరుగలేదనే ఆశిస్తున్నామన్నారు.

రేపు చర్చకొనసాగుతుంది. మంత్రి విద్యుచ్ఛక్తిశాఖ పద్దుల్ని ప్రవేశ పెడతారు.

మద్రాసు మంత్రి వాదం

మద్రాసు, జులై 18: ఆంధ్ర కేరళ రాష్ట్రాల అవసరాలన్నీ మరో 30-40 ఏళ్ళకు తీరేట్లయితే అందాకా ఊరుకొమ్మనకుండా ఇప్పటినుండే ఆ రాష్ట్రాల నదుల్లోని మిగులు జలాల్ని మద్రాసురాష్ట్రం వాడుకొనేట్లు అనుమతించాలని మద్రాసు అసెంబ్లీలో వర్క్సుమంత్రి శ్రీ వి. రామయ్య నేడు వాదించారు.

ఈ సౌకర్యం నిమిత్తం ప్లానింగ్ కమీషన్, కేంద్ర జల విద్యుత్ కమీషన్, కేంద్రప్రభుత్వము తమ సుహృద్భావాన్ని వినియోగించాలని కూడా శ్రీ రామయ్య అన్నారు. మద్రాసు రాష్ట్రంలో 120 వేల మంది పనివారితో చక్కని ఇరిగేషన్ ఇంజనీరింగ్ వ్యవస్థఉందనీ కేవలం మైనర్ ఇరిగేషన్ కోసమే ఈ వ్యవస్థని వినియోగించడం శక్తిని వృధాపుచ్చడమే కావున పొరుగు రాష్ట్రాల అవసరపు నీటి వినియోగానికై అనుమతి లభించడం అవసరమనీ ఆయన వాదించారు. ఇది జాతీయ సమస్య అనీ అవసరమైతే పొరుగు రాష్ట్రాలతో పాతికేళ్ళ ఒప్పందం కుదుర్చుకోవచ్చునని అన్నారు.



నగరానికి ప్రధాని శ్రీ నెహ్రూ ఆగమనం

హైద్రాబాదు, జులై 18

ప్రధాని శ్రీ నెహ్రూ "రాజ హంస" విమానంలో నేటిఉదయం బేగంపేట విమానాశ్రయానికి రాగానే ఎదురేగి రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ స్వాగతమిచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గవర్నర్ శ్రీ సచార్‌లు శ్రీ నెహ్రూను పుష్పమాలాలంకృతుని చేశారు.

తన అతిథిగా రెండు దినాలు నగరంలో ఉండగల ప్రధాని నెహ్రూను డా॥ రాధాకృష్ణ కౌగలించుకొని ఆరోగ్యాన్ని గురించి వాకబు చేశారు.

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆహ్వానంపై ఆంధ్రా రాజధానిలో రెండు రోజులు గడపేందుకు సోదరి శ్రీమతి విజయలక్ష్మితో కలిసి బెంగుళూరునుంచి ప్రత్యేక భారత వైమానికదళం విమానంలో యీవాళ యిక్కడకు వచ్చారు. బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతి ఆయనకు స్వాగతం చెప్పారు.

విమానాశ్రయంలో ప్రధాన మంత్రికి స్వాగతం చెప్పిన వారిలో రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమ్ సేన్ సచార్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, రాష్ట్ర మంత్రులూ, కేంద్ర సమాచార రేడియో శాఖ మంత్రి డాక్టర్ గోపాలరెడ్డి వున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మంత్రులను, ప్రధాన అధికారులను, అనధికారులను ప్రధానికి పరిచయము చేశారు. తర్వాత మేయర్ శ్రీ రామ్మూర్తి వాయిడును పరిచయము చేయగా ప్రధాని శ్రీ నెహ్రూ జంట నగరాల విలీనీకరణ జరిగింది కదా అని ప్రస్తావించారు.

విమానాశ్రయంలో చేరిన వేలాది ప్రజలు జయ జయ ధ్వానాలతో నెహ్రూకుస్వాగతంపలికారు. విమ్మట శ్రీ నెహ్రూ రాష్ట్రపతితో కలిసి బొలారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళ్ళారు- దారి పొడుగునా కూడా ప్రజలు నిలిచి జయధ్వానాలు చేశారు-

నేడు నగరానికివచ్చిన శ్రీ నెహ్రూ దాదాపు విశ్రాంతి తీసుకున్నారు- సాయంత్రం రాష్ట్రపతినిలయములోని తోటలో విహరించారు- ఆయన వినోదార్థం ఒక సంగీత కచేరి జరుపబడింది- రేపు ఉదయం ఆయన మాజీ రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్‌ను కలుస్తారు- రాజభవన్‌లో గవర్నర్ సచార్ ను కూడా కలుస్తారు; పౌరాణిక పరిశోధనాలయానికి వెళుతారు- రేపు సాయంత్రం శాసనసభా కాంగ్రెసుపార్టీ సమావేశంలోను, జాతీయ పాలిటెక్నిక్ తంకుస్థాపనసభలోను పాల్గొంటారు-

భోపాల్‌లో 35 గురు ప్రదర్శకుల అరెస్టు

భోపాల్, జులై 1

మధ్య ప్రదేశ్ ప్రభుత్వ కొత్త పన్నుల ప్రతిపాదనలకు వ్యతిరేకంగా అక్షేపణ తెలుపడానికి మధ్యప్రదేశ్ శాసన సభ ఆవరణలోకి ప్రవేశించడానికి ప్రదర్శకులు ప్రయత్నించగా పోలీసులు 35 గురిని అరెస్టు చేశారు- ఈ ప్రదర్శనల కమ్యూనిస్టు పార్టీ యేర్పాటు చేస్తున్నది.

తెలంగాణా రాజకీయ బాధితుల సంఘం

వాడ్‌హాక్ కమిటీ యేర్పాటు

హైద్రాబాద్, జులై 18

తెలంగాణా రాజకీయ బాధితుల సమావేశం యీ నెల 15న గౌతీ గూడా రామమందిర్‌లో శ్రీ రామకృష్ణారావు హుల్సూర్కర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సభికులు తాముంతా ఒక సంఘంగా యేర్పడుటకు నిశ్చయిస్తూ ఒక తీర్మానము చేశారు. దీని దృష్ట్యా శ్రీ రామకృష్ణారావు హుల్సూర్కర్ అధ్యక్షతన ఒక అడ్‌హాక్ కమిటీఏర్పాటుచేయబడినది. కమిటీ కార్యవర్గానికి యీక్రింది వారు నియమితులైనారు. ఉపాధ్యక్షులు మక్బూల్ అహ్మద్ జమీ, కార్యదర్శి శ్రీ ఎస్. చంద్రపాల్, కోశాధికారి శ్రీ యం. దేవయ్య, మరో 7 గురు సభ్యులుగా నియమితులైనారు.

పెరూ సైనికులచే అధ్యక్షుని అరెస్టు

ఇటలీవలి అధ్యక్షఎన్నిక ఫలితాల్నిరద్దుపరచాలన్న సైనికశాఖ కోర్కెమన్నించబడని హేతువున

లిమా, జులై 18

పెరూలో నేడు సైనికుల తిరుగుబాటు జరిగి తిరుగుబాటు దారులు పెరూ అధ్యక్షుడు ప్రాడోను అరెస్టు చేసి తను కేంద్ర స్థానానికి తీసుకుపోయి నిర్బంధించారు.

పెరూఅధ్యక్షభవనాన్ని టాంకులు. సైనికదళాలు చుట్టుముట్టి ఒక టాంకు భవనపుద్వారాల్ని విరుగ దోసుకొని ఆవరణలో ప్రవేశించిన అనంతరము ప్రాడో అరెస్టుచేయబడ్డాడు. హాయాలా టోరే నాయకత్వానగల అప్రా పార్టీ కేంద్ర స్థానాన్ని కూడా సైనికులు స్వాధీనం చేసుకున్నారు. నేషనల్ యూనియన్ నాయకుడు జనరల్ ఒడిరియా ఒక విదేశీ రాయబార కార్యాలయంలో శరణు కొచ్చినట్లు తెలుస్తున్నది.

అధ్యక్షుడు ప్రాడోను లిమా కు సుదూరముగా ఉన్న సెయింట్ లారెన్స్ దీవికి తీసుకుపోయినట్లు అంటున్నారు-

పెరూలో ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నిక ఫలితాలను రద్దుచేయాల్సిందని యీ ఎన్నికలలో మోసాలు జరిగి ఏ అభ్యర్థికీ నిర్ణీతమయిన మూడో వంతుఓటు రాలేదని సైనికాధికారులు కోరినప్పటికి నిలాకరింపబడడంతో నేడీవిప్లవం జరిగింది

తాజా ఫలితాల ప్రకారం అధ్యక్ష ఎన్నికలలో అధికఓట్లు అప్రా పార్టీ అభ్యర్థి సెనార్ విక్టర్ హాయాదిలా టోరేకే వచ్చాయట.

ఈ క్లిష్టపరిస్థితినుండ తప్పుకోడానికి జులై 28న కాంగ్రెసు (ప్రతినిధిసభ) సమావేశాన్ని ఏర్పాటుచేస్తూ అధ్యక్షుడు ప్రాడో సోమవారంనాడు ప్రధాని మొరేరాబస్ పోల్కాన్ రాజీనామాను త్రోసిపుచ్చాడట. ఫలితాలు సరిగా తెలియని పరిస్థితుల్లో అధ్యక్షుని ఎంపిక చేసుకొనే అధికారం పెరూ కాంగ్రెసుకు ఉంది

లిమాలో ఈ విప్లవానంతరం సరిస్థితి ప్రశాంతంగానే ఉంది.

కొన్ని వారాలముందే అధిక వేతనాలు కోరుతూ నిర్ణయించబడిఉన్న టెలిఫోన్ కంపెనీ వర్కర్లసమ్మె కూడా నేడు జరిగింది. కొందరు సైనికాధికారులు నమిపానగల ఒకలాటిన్ అమెరికన్ కంపెనీలో తలదాచుకున్నారని కూడా ఒక పత్రిక వ్రాసింది.

జూన్ 10న జరిగిన అధ్యక్ష ఎన్నికలలో అప్రాపార్టీ నాయకుడురాటో రేకు ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఓటింగులో మూడోస్థానము పొందిన జనరల్ ఒడ్రియాకు అనుకూలముగా కాను పోటీనుండి విరమించుకుంటున్నట్లు లాటోరే గతరాత్రి ప్రకటించాడు- ఒడ్రియాను 28న జరిగే కాంగ్రెసు సభలో అధ్యక్షుడుగా ఎన్నుకోడానికి అన్నిపార్టీలూ అమోదించాయి. ఈ అంగీకారాన్ని సైనిక విభాగము ఆమోదించలేదు.

విప్లవానంతరం సైనికసమితి పరిపాలనను హస్తగతము చేసుకుంది.

సమగ్రాంధ్రనిఘంటు సంకలన లక్ష్యం

రాష్ట్ర సాహిత్య అకాడమీచే తిక్కన శ్రీనాథపద ప్రయోగ కోశాల తయ్యారీ: గిడుగు రామమూర్తి శతవార్షికోత్సవ నిర్వహణకు నిర్ణయం

(మా విలేఖరి) హైద్రాబాదు జులై 18

నన్నయ్యనుండి రాయలయుగంవరకుగల ప్రాచీన సాహిత్యంలో ఆయా కవుల పదప్రయోగ కోశములు వివిధవృత్తి పద కోశముల తయ్యారీద్వారా శాస్త్రీయమైన సమగ్రనిఘంటువును తెలుగులో సంతరించడానికి రాష్ట్ర సాహిత్య అకాడమీ పూనుకొన్నది.

రాష్ట్ర సాహిత్య అకాడమీ వర్షసమావేశాలు 16, 17 తేదీలలో అకాడమీ అధ్యక్షుడు డా॥ తెలవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన జరిగినప్పుడు యీ లక్ష్యముతో మరికొన్ని కార్యక్రమాలను యీ సంవత్సరానికి నిర్ణయించారు. ఈ సంవత్సరపు అకాడమీ కార్యక్రమాల నిమిత్తం అదా 20 వేల మొత్తము కేటాయించబడింది.

రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అకాడమీ నిర్ణయాలను వివరిస్తూ వ్యావహారిక భాషోద్యమ పితామహుడు వ్యక్తిగత గిడుగు రామమూర్తి శతవార్షికోత్సవాలు జరుపడానికి తలపెట్టబడ్డట్లుకూడా తెలిపారు.

నన్నయ నన్నెచోడుల పదప్రయోగ కోశాలను అకాడమీ ప్రచురించింది. ఈయేడాది తిక్కన శ్రీనాథుల పదప్రయోగ కోశాలు తయారు చేయించాలని అకాడమీ నిర్ణయించింది. వ్యవసాయ వృత్తి పదకోశం ప్రకటితమైంది. ఈయేడాది చేనేత, వాస్తువృత్తి పదకోశాలు తయారు చేయించబడగలవని శ్రీరామానుజరావు అన్నారు.

ఆంధ్ర భాగవతం శుద్ధప్రతితయ్యారికై వివిధ శాఖాకు ప్రతులను ఇతర ముద్రిత ప్రతులను పరిశీలించే పని పూర్తయిందనీ 6వేల పాఠాంతరాలు, 10 కొత్త పద్యాలు దొరికాయనీ ఈ భాగవత శుద్ధ ప్రతి ముద్రణకూడా యీయేడాది పూర్తిచేయాలని తలపెట్టబడిందని ఆయన పేర్కొన్నారు.

సాహిత్య పరిశోధకులకు అనువుగా మేకంతికై ఫీయతులు, ప్రాంతీయస్థానిక పత్రికలు, ప్రాంతీయశాసనాలు సారస్వతం తిరుగ వ్రాయించాలనికూడా నిర్ణయించారు.

ఈయేడాది శ్రీ వెన్నెత్తు సత్యనారాయణరాజు రచించిన నాముడు లు సామెతల కోశం, శ్రీ కుందూరి ఈశ్వరదత్తు రచించిన ఆంధ్రప్రదేశ్ ప్రాచీన చారిత్రక భూగోళాన్ని, జీనత్ సతీదాబేగం సంకలన పరిచిన హైద్రాబాదుకై సాహార్ (2 వ సంపుటి), సులేమాన్ అరబ్ సంకలనం హైద్రాబాదుకే అదీత్ గ్రంథాలను మరో రెండు నెలల్లో రాష్ట్రసాహిత్య అకాడమీ ప్రచురించనున్నది. తెలుగులో ఉర్దూ సాహిత్య ఇతిహాసం అను గ్రంథం, 15 ఉర్దూ కథల అనువాద సంపుటి, ఉర్దూలో 20 తెనుగు కథల అనువాద సంపుటికూడా ప్రచురించబడగలవు.

ఇంగ్లీషులో పాకెట్ సైజు అన్, ఫర్డు డిక్షనరీ వంటిదాన్ని తెలుగ నిఘంటువును తయారుచేసే కృషికై రాష్ట్రసాహిత్య అకాడమీకి గ్రాంటు ఇవ్వబడనున్నట్లు నేడు రాష్ట్ర శాసన సభ ప్రశ్నోత్తరాల సమయములో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వెల్లడించారు-

సంస్కృత ప్రచార సంస్థలకు ఆర్థిక సహాయం

ఉదారంగా గ్రాంటులివ్వాలని కేంద్ర మండలి సిఫారసు

వారణాసి, జులై 18

కేంద్ర సంస్కృతబోర్డు పదకొండవ సమావేశంలో సంస్కృతబోధన సంస్థలు వ్యక్తులు; సంస్కృతగ్రంథాల ప్రచురణ లేక ప్రచారసంస్థలకు ఆర్థిక సహాయాన్ని ఇచ్చేవిషయమై పరిశీలించడం జరిగింది.

ఆర్థిక సహాయాన్ని కోరుతూ వివిధ స్వచ్ఛంద సంస్కృత భాషా వ్యవస్థల వద్ద నుంచీ, సంస్థల వద్దనుంచీ, వ్యక్తుల వద్దనుంచీ వచ్చిన అనేక అభ్యర్థనలను యీ మండలి పరిశీలించింది. ఆసంస్థలను అభివృద్ధి చేసేందుకు, ప్రచురణలను వెలువరించేందుకూ ఉదారంగా గ్రాంటులివ్వాలని సిఫార్సు చేసింది.

హిందీ వాడుక భాషకాని ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు గురుకులాలలో విద్యాభ్యాసానికి స్కాలర్‌షిప్పులిచ్చేందుకు యీ మండలి సుముఖంగా లేదు.

ఈబోర్డు రెండురోజుల సమావేశానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి పతంజలిశాస్త్రి అధ్యక్షతవహించారు. సంస్కృత గ్రంథ రచయితలను ప్రచురణ కర్తలను ప్రోత్సహించడానికై ఈ బోర్డు కొన్ని సంస్కృతగ్రంథాల ప్రతులు కొనడానికినిర్ణయం తీసుకొన్నది. మత్స్యపురాణ ప్రచురణకు ఆర్థిక సహాయాన్ని ఇవ్వబోర్డు అంగీకరించింది.

రివెన్యూ బోర్డు రద్దు గురించి సత్వర నిర్ణయం

రివెన్యూ మంత్రి వివరణ : ఉన్నితన్ కమిటీ నివేదికపై కూడా త్వరలో నిర్ధారణ

హైద్రాబాద్, జులై 18

రివెన్యూ బోర్డును రద్దు చేయాలా అలాగే ఉంచాలా అన్న విషయంపై త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం గైకొనగలదని రివెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు శాసన సభలో ప్రకటించారు.

భూమిశిస్తు (రు 8260 1400), జిల్లా పరిపాలన (రు 60089000), జమీందార్ల నష్టపరిహారం (రు 11706000) పద్దులపై చర్చకు జవాబిస్తూ ఆయన ఇతర రాష్ట్రాల్లోని రివెన్యూ పరిపాలనా పద్ధతుల్ని రాష్ట్రం పరిశీలిస్తున్నదన్నారు. కోత తీర్మానాలన్నీ వీగిపోయి డిమాండ్లు శాసనసభచే ఆమోదింపబడ్డాయి.

డిప్యూటీకలెక్టర్లకు పనిలేదనీ వారు అదనపు అధికారులనీ పేర్కొంటూ ఆ పదవుల్ని రద్దుచేయాలనడంభావ్యం కాదనీ వివిధ అభివృద్ధి కార్యకలాపాలతో వారి బాధ్యతలు పనులు హెచ్చినవనీ మంత్రి అన్నారు-

గ్రామాధికారుల వేతనాల సమస్య యిప్పుడు ఉన్నితన్ కమిటీ నివేదికాంశాలను గురించి త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కూడా మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు- వారసత్వం హక్కు ఉండాలంటూ రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్రానికి ప్రభుత్వం సూచించలేదని ఆయన స్పష్టపరిచారు- అయితే వారసత్వపు హక్కుతోల్పోయినగ్రామాధికారులకు నష్టపరిహారం చెల్లించే విషయం ఆలోచించాల్సి ఉందన్నారు-

250 ఎకరాలు అపైగా ఒకేతెలకగా ఉన్న ప్రభుత్వ బంజరు భూములో సహకార వ్యవసాయం అమలు జరిపే కారణంవల్లనే వాటిని పేద రైతులకు పంచడం జరుగలేదన్నారు-

దేశంలో ఉద్యోగాల పరిస్థితి

న్యూఢిల్లీ, జులై 18

దేశంలో 60,700 కార్యాలయాలలో 1961 డిసెంబర్‌తో అభరయిన సంవత్సర పాదంలో ఉద్యోగుల సంఖ్య 116 లక్షల నుంచి 118 1 లక్షలకు పెరిగినది. ఈ పెరుగుదల 1.9 శాతం.

దేశంలోని 60,700 కార్యాలయాలు ఉద్యోగుల పరిస్థితిని గురించి సమాచారంపంపాయి- వీటిలో 86,700 కార్యాలయాలు పబ్లిక్ రంగంలోనివి. వాటిలో ఉద్యోగుల సంఖ్య 1 శాతం పెరిగింది- తక్కిన 24 వేల కార్యాలయాలూ ప్రయివేటు రంగములోనివి. వీటిలో ఒక్కొక్క దానిలో 25 మందికంటె ఎక్కువ మంది పనిచేస్తున్నారు- వీటిలో మొత్తంమీద ఉద్యోగుల సంఖ్య 8.1 శాతము హెచ్చింది, పబ్లిక్ రంగంలోని పిల్బందిలో 6.6 శాతం స్త్రీలు- ప్రయివేటు రంగంలోని పిల్బందిలో మాటికి 16.9 వంతులు స్త్రీలు. మొత్తంమీద ఉద్యోగుల సంఖ్య 0.4 శాతము పెరిగింది-

నా కంటిబాధలన్ని ఉపశమించినవి. భగవంతుడు డాక్టర్ లుఖ్మాన్ మరియు వారి కుటుంబమునకు ఆయురారోగ్యములు ప్రసాదించుగాక. డాక్టర్ గారు తమ కార్యక్రమములలో విజయుడగు గాక.

డిప్టీఛీఫ్ ఎక్కౌంటెంట్
స్టేట్ ఎలక్ట్రిక్ బోర్డ్.
ఖైరతాబాద్ ఆంధ్రప్రదేశ్
మిస్టర్ ముత్యన్ రాయ్‌జీ
ఇట్లు వ్రాయుచున్నారు నేను ఇది వ్రాయుటకు చాల సంతోషిస్తున్నాను.

డాక్టర్ లుఖ్మాన్‌గారు నా నేత్రపరీక్ష చేసి తమ కార్ఖానా మండియే ఒక కంటిజోడు చేయించి ఇచ్చిరి దానిని నేను వాడుచున్నాను. డాక్టర్ గారి నేత్రపరీక్ష అధునాతనమై సైంటిఫిక్‌గా ఉండెను. దీనివల్ల నా నేత్రములకు సంబంధించిన వ్యాధుల నుండి విముక్తిపొందితిని. భగవంతుడు వారికి ఆరోగ్యాభివృద్ధి గలిగి వారి జీవితము సుఖప్రదముగా నడచుటకు డాక్టర్ గారి కుటుంబము ఆయుర్ వృద్ధి గలిగి ఇతోధిక ప్రజాసేవ చేయువారి కోరిక వెరవేరుగాక.

18-5-62 నం:
ముత్యన్ రాయ్‌జి డిప్యూటి ఛీఫ్ ఎక్కౌంటెంట్ ఆంధ్రప్రదేశ్

నోట్:- మీరును మీ నేత్ర వ్యాధుల నివారణకై అనువగు కంటిజోడు పొందుటకై దేశపు ప్రఖ్యాత నేత్ర చికిత్సా నిపుణుని సేవలుపొందండి. (సంపా)

మేనేజర్ షోరూం
ద వాఖా వా
డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్
నిజాంపాహిరోడ్, హైద్రాబాద్
ఫోన్ నెం. 5141.

మహాకవి గురజాడ శతాబ్ద్యుత్సవాలు

సెప్టెంబరులో జరుపుటకు ఆహ్వానసంఘ మేర్పాటు

సికింద్రాబాద్, జులై 18

హైద్రాబాదు మేయర్ శ్రీ రామమూర్తి నాయుడు అధ్యక్షతన యీ నెల 15వ ఇక్కడ జరిగిన సాంఘిక మరియు సాహితీవరుల సమావేశంలో మహాకవి గురజాడ శతాబ్ద్యుత్సవాలు సికింద్రాబాదులో వచ్చే సెప్టెంబర్‌లో జరుపుటకు యీ క్రింది వారితో ఒక నిర్వాహక సంఘ మేర్పాటు చేయబడినది. అధ్యక్షులు శ్రీ రామమూర్తి నాయుడు మేయర్, ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె.ఎస్- సుబ్రహ్మణ్యం (ఆంధ్ర జనత సంపాదకులు) పోతుకూచి సాంబశివరావు కె-ఎస్-నారాయణ ఎం-ఎల్-ఏ-, టి- విజయరాఘవాచారి (అడ్వొకేట్) జూలూరి వీరేశలింగంగుప్త, ప్రధాన కార్యదర్శి శ్రీ యం-పి- శ్రీనివాసులు సహాయ కార్యదర్శులు శ్రీయుతులు ఎం- వి- ఎస్- చలపతిరావు, ఎం- మహబూబు కోశాధికారి శ్రీ వి- విశ్వనాథశాస్త్రి మరో 28 మంది సభ్యులుగా నియమితులైనారు.

గురజాడ శతాబ్ద్యుత్సవ సందర్భములో కన్యాశుల్కం నాటకములోని గిరీశం పాత్ర యేకపాత్రాభినయం, గురజాడ పద్యాలు పాటల పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించుటకు సమావేశములో సభ్యులు నిశ్చయించారు. ఉత్సవ సందర్భంలో ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలలో పారస్వత గోష్ఠి, కవికథక సమ్మేళనము మొదలైనవి జరపాలన్న నిర్ణయము తీసుకోబడినది. గురజాడ శతాబ్ద్యుత్సవ కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరగడానికి ఆహ్వాన సంఘముతో సహకరించవలసిందని అన్ని సాంఘిక మరియు సాహితీ సాంస్కృతిక సంస్థలకు విజ్ఞప్తిస్తూ సమావేశములో తీర్మానము చేయబడినది. గురజాడ శతాబ్ద్యుత్సవ ఆహ్వాన సంఘ కార్యాలయం సికింద్రాబాదు రంగ్రేజ్ బజారులోని నేషనల్ యూత్ యూనియన్‌లో నెలకొల్పి నిర్వహించబడినది.

విశ్వేశ్వరయ్య స్మారక గ్రంథాలయం

బెంగ్లూర్, జులై 18

ప్రధాని నెహ్రూ నందికొండల మండి ఇక్కడికి వస్తూ ఇక్కడికి 86 మైళ్ళ దూరంలోగల చిక్బల్లాపూర్ వద్ద శ్రీ విశ్వేశ్వరయ్య స్మారక గ్రంథాలయానికి ప్రారంభోత్సవము చేశారు.

శుభకృత్ సం॥ ఆషాఢ బ॥ విదియ
వ 12-10 శ్రవణం ఉ 8-27
ధనిష్ఠ తె 4-30
ఉ వ 10-8 మొ॥ 11-33 వరకు
(శాలివాహన శకము: 28-4-1884)
19-7-1962 గురువారము

"వినుశాంతులైన విప్రులు మనుజేంద్రులు గృహమునంద మహిత వ్రత సంజనిత పరిజ్ఞాన నిరంజనులై పడయుదురు సూవె శాశ్వత పదమున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
19 జులై 1962
గురువారము

ద్రవిడమున్నేత్ర కజగం విచ్ఛిన్నకర ధోరణి

—[0]—

నాలుగు రోజుల క్రిందట మదరాసు నగరములో మదరాసు రాష్ట్ర ముఖ్యమంత్రి కామరాజ నాడార్ గారి షష్టిపూర్తి ఉత్సవాలు జరిగినవి. ఈ సందర్భమును పురస్కరించుకొని జరిగిన ఒక బహిరంగ సభలో ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ విజయానంద పట్నాయక్ యిచ్చిన ఉపన్యాసము యెంతో సమయోచితముగ, మిక్కిలి ఉత్తేజకరముగా నున్నదని చెప్పవలెను. భారత దేశమును ముక్కలు చెక్కలుచేసి ప్రత్యేక 'నాడు'లను యేర్పాటు చేయవలెననే విచ్ఛిన్నకర ధోరణిని చూచినపుడు ప్రతి దేశాభిమాని హృదయములో కలిగే బాధను, క్షోభను ఒరిస్సా ముఖ్యమంత్రి తమ మాటలలో చక్కగా వ్యక్తీకరించినారు. ఏబదివేలకు మించిన ప్రజలు హాజరయిన మదరాసు బహిరంగ సభలో ద్రవిడ మున్నేత్ర కజగం విచ్ఛిన్నకరచర్యలను శ్రీపట్నాయక్ మిక్కిలి యుక్తి యుక్తముగా విశదపరచి కజగం వాదనలను తీవ్రముగా ఖండించినారు. గాంధీజీ, నెహ్రూజీవంటి మహనీయులు పెంచి పోషించిన జాతీయ సమైక్యతా సాంప్రదాయములను బలహీనపరచవలదని ఆయన విజ్ఞప్తిని గావించినారు. ఒరిస్సా ముఖ్యమంత్రి స్పష్టపరచినట్లు కాంగ్రెస్ సంస్థ తన బలమును, శక్తిని పూర్తిగా వినియోగించి ద్రవిడ మున్నేత్ర కజగం ఉద్యమాన్ని యెదుర్కొనగలదు. దేశ విభజనను, విచ్ఛిన్నకర శక్తుల విజృంభణను కాంగ్రెసు సంస్థ యెంత మాత్రమును సహించజాలదు.

ద్రవిడ మున్నేత్ర కజగం నాయకులు మదరాసురాష్ట్రములోని కొందరు అమాయక ప్రజలను అక్కడక్కడ ప్రబలియున్న కొన్ని పరిస్థితుల కారణముగా తమవైపు త్రిప్పుకొనగలిగినారు. జాగ్రతగా ఆలోచించినచో ద్రవిడమున్నేత్రకజగానికి స్పష్టమైన ఒక కార్యక్రమముగాని, సమంజసమైన కొన్ని సిద్ధాంతాలు గాని లేవని తేటతెల్లము కాగలదు. కుల, మత భేదాలను సృష్టించి, ప్రాంతీయ దురభిమానాలను ప్రజ్వలింపజేసి భాషా వైషమ్యాలను చెలరేగజేసి ద్రవిడ మున్నేత్ర కజగం బలమును పుంజుకొంటున్నది, కాని యిది శాశ్వతమైన బలుపుమాత్రమే. జాతీయాభ్యుదయ పరిణామ క్రమంలో యీ కృత్రిమ భేదాలు, యీ వైషమ్యాలు నిశ్చయముగా తొలగిపోయి జాతీయదృష్టి సుదృఢము కాగలదు. అయితే జాతీయాభిమానులు ప్రమత్తులై యుండుట క్షేమముకాదు. ద్రవిడమున్నేత్ర కజగం ప్రవచించుచున్న ద్రవిడవాదులో కజగం వారికే తగినంత విశ్వాసములేదు. మదరాసు శాసనసభలో కొద్దిరోజుల క్రిందట ఒక కజగం సభ్యుడు మైసూరు రాష్ట్రానికి మదరాసు విద్యుచ్ఛక్తిని సప్లయిచేయకూడదని వాదించినాడు. మరి తాము కోరుచున్న ద్రవిడనాడులో మైసూరు ఒకభాగం కాగలదే! మాటవరుసకు ద్రవిడనాడు యేర్పడితే యీ కజగం నాయకుల అధికారంలో మన ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళల గతి యేమి కాగలదు? శుష్కమైన, అర్థరహితమైన ద్రవిడ కజగం వాదనలను మదరాసు ప్రజలు గుర్తించవలసిన సమయము ఆసన్నమైనది.

ఇప్పటికే ద్రవిడ మున్నేత్ర కజగం చర్యలు మితిమీరి పోయినవి. ఇంకను ఓరిమి వహించుట జాతీయ సమైక్యతకే భంగకరముగా పరిణమించగలదు. దేశ సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని విశృంఖలముగా ప్రశ్నించుచున్న ద్రవిడమున్నేత్ర కజగం ఆభ్యంతరకరమైన సంస్థ. ప్రమాదకరమైన యిట్టి సంస్థను, సంస్థ కార్యకలాపాలను కొద్దిరోజుల క్రిందట మన దేశవ్యవహారాల మంత్రి అభిప్రాయ పడినట్లు నిషేధించవలసి యుండగలదు. ప్రభుత్వము తీవ్రచర్యలను తీసుకొనకముందే హృదయశల్యముగా నున్న ద్రవిడ మున్నేత్ర కజగం విచ్ఛిన్నకర కార్య కలాపాలను వదలిపెట్టి జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొనగలదని విశ్వసించుచున్నాము.

—

శ్రీ పి. నరసింగరావుకు ప్రముఖులభినందనలు

నిజామాబాదు సభలో

హైద్రాబాదు, జులై 18

ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి రాష్ట్ర శాసనమండలికి యిటీవల యెన్నికైన శ్రీ పి. నరసింగరావును అభినందించుటకై నిజామాబాదులో యీ నెల 14న జరిగిన అభినందన సభకు స్టేట్ టీచర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ రామచంద్రి సింగ్ అధ్యక్షత వహించారు. యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ వామన్ రావు అంబట్టి, శ్రీ పి. రామయ్య, శ్రీ వి- వి- రాఘవాచారి యం-ఎల్-సి, శ్రీ దేశికాచారి, శ్రీ లక్ష్మీపతి ప్రభృతులు శ్రీ నరసింగ రావును అభినందిస్తూ సభలో ప్రసంగించారు.

.....

ధూల్‌పేట గుడంబా కేంద్రాలపై పోలీసు దాడి

హైద్రాబాదు, జులై 18

నగర పోలీసు సిబ్బంది ధూల్‌పేట దిగువ ప్రాంతంలోని 4 గుడంబా కేంద్రాలపై నిన్న దాడిచేసి నలుగురిని నిర్బంధంలోకి తీసుకొన్నారు. పోలీసు డిప్యూటీ కమీషనర్ (శాంతి భద్రతలు) శ్రీ టి. పాన్నయ్య యీ దాడికి నాయకత్వం వహించి పై కేంద్రాలలో దొంగసారా తయారు చేస్తున్న వారిని గాలించి పట్టుకొన్నారు. ఈ దాడిలో 125600 లీటర్ల రెల్లపువూట, భూమిలో పాతిన 6 వందలు సారా కుండలు, 13 ప్రిట్సు, 50 బ్యారెల్స్, 15 ట్యూబులు, 25 లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకొని కుండలను ధ్వంసం చేయటం జరిగింది పోలీసు డిప్యూటీ కమీషనర్‌కు యీ కార్యక్రమంలో 2వ డివిజన్‌కు చెందిన ఎ-సి-పి శ్రీ మాధవరావు ధూల్‌పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పద్మారావు సహాయపడ్డారు.

భూమి-జలాధారాల వర్గీకరణకు సర్వే

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాలని రెవిన్యూపద్దు చర్చలో పాల్గొంటూ శ్రీ తెన్నేటి విశ్వనాథం సూచన

హైద్రాబాదు, జులై 18

భూములు, జలాధారాల వర్గీకరణకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సర్వే చేపట్టాలని నిన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం సూచించారు.

శ్రీ తెన్నేటివిశ్వనాథం రెవిన్యూ పద్దు చర్చలో పాల్గొంటూ వర్గీకరణ వల్ల భూములపై పన్ను విధించుటలో సౌలభ్యమేర్పడుతుందని, భూములను వర్గీకరించకుండా, వాటికి విడివిడిగా శిస్తువిధించుట అర్థరహితంగా యుండదని అన్నారు.

ఒకేజలాధారమునుండి నీరుపొందు నట్టి ఒకే విధమయిన భూములకు ఒకే విధమయిన శిస్తురేట్లు యుండాలని శ్రీ తెన్నేటి చెప్పారు.

జిల్లా పాలనా యంత్రాంగములో మార్పుతేవాలని, కలెక్టర్‌కు జిల్లాలోని పనులను పర్యవేక్షిస్తూ వివిధ శాఖలమధ్య సమన్వయాన్ని సాధించు బాధ్యతనప్పజెప్పి యితర బాధ్యతలను తొలగించాలని, ప్రభుత్వ ప్రధానప్రతినిధిగా కలెక్టరుండాలని, కలెక్టరుకు ప్రస్తుతమున్న బాధ్యతలనుజాయింట్ కలెక్టర్ల కప్పజెప్పాలని శ్రీ తెన్నేటి సూచించారు.

ప్రస్తుతం కలెక్టర్‌కు అధిక బాధ్యతలున్నందున జిల్లాలందు పనిదెబ్బతినుచున్నదని, ప్రతిమాసములో జిల్లాకు వచ్చు రాష్ట్ర, కేంద్ర మంత్రులను దర్శించుటకే దక్కుడివాలు వృథాగా గడుపుచున్నారని శ్రీ విశ్వనాథము విమర్శించారు.

రెవిన్యూ పద్దుపై జరిగిన రెండురోజుల చర్చ నేటితో ముగిసింది. రేపు మంత్రి సమాధాన మిస్తారు.

నేడు చర్చలో మొత్తము 22 గురు పాల్గొన్నారు. గ్రామ పరిపాలనలో మార్పు, భూమిశిస్తు హెచ్చింపు, బంజరు భూముల పంపిణీ, రాజకీయబాధితులకుభూములకేటాయింపు, తక్కావీ రెవిన్యూ బకాయిల వసూళ్ళ సందర్భంగా అధికారులుపెట్టిన ఇబ్బందులు, చిన్నతరహా నీటి వనరుల నిర్వహణ వేటిచర్చలో ప్రధానస్థానమాక్రమించినవి.

బకాయిల వసూళ్ళకు ప్రారంభించిన ప్రత్యేకోద్యమంలో యెంతశ్రద్ధ వహించబడిందో బంజరు భూముల పంపిణీఉద్యమంలో వహించబడలేదని, రెండు, మూడు నెలల్లో రకోట్లబకాయిలు వసూలు చేశారుగాని, పంపిణీకి లభ్యమయిన బంజరు భూమిలో రెండేళ్ళు ఉద్యమం సాగినా మూడవ భాగం గూడ పంపిణీ చేయలేదని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య విమర్శించారు.

గ్రామాల పరిపాలన మార్పును గూర్చి మాట్లాడుచు ప్రతిజిల్లాలో ఒక గ్రామాధికారినినియమించాలనిఆయన కోరారు.

సుఖజీవితాలుగడుపునట్టి రాజకీయ బాధితులకు భూములు కేటాయించగూడదని శ్రీ రంగనాయకులు (క) కోరారు. భూములులేని పేదరైతులు సాగుచేయుచున్నట్టి ప్రభుత్వ బంజరు భూములను రాజకీయ బాధితులకు కేటాయించ గూడదనికూడ ఆయన చెప్పాడు.

భూమి శిస్తు హెచ్చింపు ప్రతిపాదనను గూర్చి శ్రీ కాకాని వెంకట రత్నం (కాం) మాట్లాడుచు రేట్లలో కొంత సవరింపు జరుగగలన్నారు.

గ్రామాధికారులను గ్రామ పంచాయతుల ఎక్జిక్యూటివ్ ఆఫీసర్లుగా నియమించాలని శ్రీ దామోదర రెడ్డి(కాం) కోరాడు-

గ్రామ పంచాయతుల వేర్పాటు చేయుటలో రెండుమూడు గ్రామాలను కలుపుట కూడదని శ్రీ యుతులు సన్యాసినాయుడు, కె. అప్పారావు (కాం) సూచించారు.

భూముల పంపిణీ కార్యక్రమాన్ని త్వరితగతి పూర్తిచేయుటకు జిల్లా కలెక్టర్లు, ఎం-ఎల్-ఏ-లతో కమిటీల వేర్పాటు చేయాలని శ్రీ వి- రామారావు (కాం) సూచించారు-

బకాయిల వసూళ్ళ సందర్భంగా రైతులను పెక్కుయిబ్బందులకు గురిచేశారని శ్రీ కె-ఎల్. నరసింహారావు (క) విమర్శిస్తూ అతకటం, లమ, వంటపాత్రలను, పశువులను వ్యవసాయపరికరాలను అమ్మివేసిన సందర్భాలను కొన్నిటిని వివరించారు.

బంజరు భూముల పంపిణీకై నియమించిన ప్రత్యేక నిబ్బందిని కొనసాగించాలని శ్రీ కె సత్యనారాయణ (క) కోరాడు.

టూరిస్టు ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో

వివిధ బాధ్యతలను గూర్చి సమాచారమంత్రి వివరణ

హైద్రాబాదు, జులై 18

స్టేట్ టూరిస్టు ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో వివిధ బాధ్యతలను నిన్న శాసనసభలో మంత్రి శ్రీ వి. నరసింహారావు వివరించారు

రాష్ట్రంలో ప్రస్తుతం 4 యాత్రికుల సమాచార కేంద్రాలు, హైద్రాబాద్, వరంగల్ తిరుపతి, విశాఖపట్టణాలందు పనిచేయుచున్నవి- యాత్రికులకు సౌకర్యాలు కల్పించుట, ప్రజల్లో యాత్రలు చేయుటకుఉత్సాహంకలుగజేయుట, రోడ్డురవాణా కార్పొరేషన్‌తోడ్పాటుతో యాత్రలను ఏర్పాటు చేయుట టూరిస్టు బ్యూరో ముఖ్య విధులని మంత్రి తెలిపారు. లాభాలు గడించాలని యీ కేంద్రాలుఏర్పాటు చేయబడలేదు.

యాత్రికుల వాకర్షించుటకు పత్రికలందు ప్రకటనలు, వ్యాసాలను గూడ టూరిస్టు బ్యూరో ప్రచురింపజేస్తుంది. వార్తా పత్రికలకు ఫోటోలను యితర వివరాలను గూడ టూరిస్టు బ్యూరో అందజేస్తుందని మంత్రి తెలిపారు.

శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి పైవివరాలందజేశారు.

హిందీ-సంస్కృత ప్రమాణ పత్రాల బహూకరణ

నిజామాబాదులో శ్రీ వి. పి. రాఘవాచారిచే

నిజామాబాద్, జులై 18

హిందీ ప్రచారసభ నిజామాబాదు శాఖ ఆధ్వర్యాన యీ నెల 15న యిక్కడ జరిగిన బహుమతి ప్రదాన సభలో శ్రీ వి- వి- రాఘవాచారి ఎం-ఎల్-సి హిందీ భాషను అధికార భాష స్థాయిలో ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. నిజామాబాదు శాఖ అధ్యక్షులు శ్రీ రామచందర్ సింగ్ సభకు అధ్యక్షత వహించారు. హిందీ సంస్కృత పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి శ్రీ వి- వి- రాఘవాచారి సర్టిఫికెట్లను బహూకరించారు

ఢిల్లీలో టాండన్ స్మారక మందిరం

రు. 2ర లక్షలతో నిర్మాణానికి పూనిక

న్యూఢిల్లీ, జులై 18

రు. 25 లక్షల వ్యయంతో న్యూఢిల్లీలో పురుషోత్తమ్ హిందీ భవన్ నిర్మాణానికి ఢిల్లీ ప్రాదేశిక హిందీ సాహిత్య సమ్మేళనం పూనుకుంటుంది. ఈ సమ్మేళన ప్రధాన కార్యదర్శి గోపాల్ ప్రసాద్ వ్యాస్ టాండన్ స్మారక సభలో మాట్లాడుతూ ఈ సమాచారాన్ని వెల్లడిచేశాడు-

ఈ సమావేశంలో ప్రసంగించిన కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదుర్ శాస్త్రి ఈభవనం త్వరలో నిర్మింపబడాలని ప్రజలు ఉదారంగా విరాళాలు ఇవ్వాలని కోరారు-

.....

కమ్యూనిస్టు చైనా దళాలు

తైపే, జులై 18

కోమిన్‌టాంగ్ యొక్క క్విమోయ్ మట్టుదీవులకు అభిముఖంగా పుకిన్ కోస్తాలో కమ్యూనిస్టు చైనా పదాతి దళ సైనికులు 580 వేల మంది కేంద్రీకరింపబడినారని కోమిన్‌టాంగ్ సెంట్రల్ డైలీమ్యూస్ పత్రిక తెలుపుతున్నది.

.....

సైప్రెస్ అధ్యక్షులు మెకారియోస్

అక్టోబర్‌లో భారతదేశం రాక

నికోసియా, జులై 18

భారత దేశాన్ని సందర్శించుటకు సైప్రెస్ అధ్యక్షులు ఆర్చిబిషప్ మెకారియోస్ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆహ్వానాన్ని అంగీకరించారు. మెకారియోస్ అక్టోబర్ 81వ తేదీన భారతదేశానికివచ్చి పదిరోజులు పర్యటించగలరు-

రూపాయి కరెన్సీ దేశాల నుంచి దిగుమతులు

న్యూఢిల్లీ, జులై 18

భారత ప్రభుత్వ శాఖలు, అభివృద్ధి విభాగం, పబ్లిక్ రంగంలోని కార్పొరేషన్‌లో లావాదేవీలు గల సంస్థలు వాడకందారులు రూపాయి కరెన్సీ దేశాలనుంచి వాటిలో చేసుకున్న వాణిజ్య ఒప్పందాల మేరకు సరుకుల దిగుమతికి లైసెన్సుల కోసం దరఖాస్తులను నేరుగా న్యూఢిల్లీలోని ఎగుమతులు దిగుమతుల చీఫ్ కంట్రోలరుకు పంపాలని దిగుమతి వాణిజ్య కంట్రోలు ప్రకటనలో తెలియజేశారు ఆ దరఖాస్తులను ఆర్డర్లను బట్టి పరిశీలిస్తారనీ, వారు కోరిన సరుకుల లభ్యతలను కూడ దృష్టిలో వుంచు కుంటారనీ కూడ పేర్కొనబడింది. దరఖాస్తులను పూర్తిచేసి,అవసరులు అత్యవసరమన్న ధ్రువ పత్రాన్ని జతచేసి పంపాలి. అభివృద్ధి శాఖలో లావాదేవీలు గల వారు ఆ శాఖ ద్వారా పంపాలి పబ్లిక్ రంగం కార్పొరేషన్లు. ప్రభుత్వ శాఖలనుంచి వచ్చే దరఖాస్తులతో విదేశ మారక ద్రవ్యం విడుదలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆమోదం యిచ్చినట్లు తెలియ చేయాలి.

—....

జాతీయ సమైక్య సాధన కృషిలో పోలీసువారి పాత్ర

కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖ ప్రత్యేక సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, జులై 18

జాతీయ సమైక్య సాధన కృషిలో పోలీసువారి పాత్రను పరిశీలించి, పాలక సంబంధమైన చర్యలను సూచించడానికి కేంద్రదేశీయాంగ మంత్రిత్వ శాఖ తాలూకు ఒక సంఘం కృషి చేస్తున్నది పోలీసు శాఖాన్ని జాతీయ దళంగా రూపొందించడం జాతీయ సమైక్య పరిరక్షణలో పోలీసువారి కృషి-ఈ రెండింటి దృష్ట్యా ఆ పరిశీలన జరుగుతుంది. ఈ సంఘం యీ క్రింది సూచనలను పరిశీలించగలదు.

పోలీసుశాఖ సమైక్యతా పరిరక్షణ కోసం అఖిలభారత పోలీసు కమీషనర్ నెలకొల్పాలి. కేంద్రంలోని పోలీసుశాఖను పటిష్ఠంచేసి పోలీసు శాఖలోని భిన్న దృక్పథాలను కనిపెట్టి సమన్వయపరచడం, అన్ని రాష్ట్రాలకు ఒకే పోలీసు మాన్యుయల్ వుండాలి వివిధ రాష్ట్రాలలోని పోలీసుకమీషనుల సిఫారుసులను సమన్వయపరచాలి. ఒక రాష్ట్రంలోని పోలీసుశాఖలో కొంతమంది ఆఫీసర్లను తదితర ఉద్యోగులను రాష్ట్రం వెలుపలనుంచి తీసుకోవాలి. పోలీసు శాఖలోని సబార్డినేటు ఉద్యోగులకు కేంద్ర శిక్షణ పటిష్ఠం చేయాలి దేశమంతటికి సబార్డినేటు పోలీసు ఉద్యోగులకు ఒకే శిక్షణ పథకం వర్తింపచేయాలి

ఇబ్బందులలో వున్న ఉద్యోగులకు ఎక్కువ సౌకర్యాలు కలిగించాలి. వారి కుటుంబాలకు వారి పిల్లలకు వైద్య, విద్యా సౌకర్యాలు కల్పించాలి- పోలీసు వారిపై రాజకీయ ప్రభావం లేకుండా చూడాలి.పోలీసు శాఖవారి సామర్థ్యం, సరళ ప్రవర్తనలను అభివృద్ధి చేయాలి- —...

విద్యార్థులలో ఆధ్యాత్మిక శిక్షణ పెంపొందాలి

మెడ్చెల్‌లో శ్రీ ఐ. జె. నాయుడు ప్రసంగం

సికింద్రాబాద్, జులై 18

హైద్రాబాదు దివ్య జీవన సంఘ శాఖను వ్యాస పూర్ణిమ సందర్భంలో మేడ్చల్‌లో మొన్న ప్రారంభముచేస్తూ ప్రభుత్వ వాణిజ్యము, పరిశ్రమల కార్యదర్శి శ్రీ ఐ- జె- నాయుడు విద్యార్థులలో ఆధ్యాత్మిక విశాత లోపమువలననే నేడు వారి జీవితములు అసమంజసముగనుండి ఆశయ రహితముగా ఉన్నవని అభిప్రాయం చెలిబుచ్చారు. భగవద్గీతలో బోధింపబడినట్లు నిస్వార్థమైన కార్యాచరణ ద్వారానే పరిపూర్ణత్వము వ్యక్తి సాధింపగలడని ఉద్ఘాటన చేశారు. పాఠకు మహబూబ్ కాలేజీ ఉన్నత పాఠశాల సూపర్ ప్రిన్సిపాల్ శ్రీ యం. యస్. కోటీశ్వరన్ అధ్యక్షత వహించారు. దేవనిక్ బ్రెయిలింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. వి. రామకృష్ణారావు తన ప్రసంగములో స్వామి శివానంద కాలించిన ముఖ్య బోధలు "సేవించు, ప్రేమించు, ధ్యానించు, తరించు" స్పష్టం చేశారు. తమిళ్‌నాడు శాఖ కార్యదర్శి శ్రీ గౌతమిస్వామి శివానంద సందేశమును చదివి వినిపించారు సభికులకు మేడ్చల్ శాఖ అధ్యక్షులు శ్రీ బి. విశ్వనాథ్ స్వాగతంచెప్పారు. హైద్రాబాదు దివ్య జీవన సంఘశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. నరసింహారావు దివ్య జీవన సంఘ లక్ష్యములను వివరించారు. కన్వీనర్ శ్రీ భాస్కరరావు కృతజ్ఞతా వందనములు తెలిపారు. (పత్రి. వి)

నేటి సమాజానికి ఆవశ్యకమైన పరిపాలన

ప్రజాపరిపాలనా శిక్షణ సంస్థ వార్షికోత్సవంలో ఉపరాష్ట్రపతి ప్రసంగం

న్యూఢిల్లీ, జులై 18

ఉపరాష్ట్రపతి డాక్టరు జాకీర్ హుస్సేన్ ఇక్కడ స్కూలు ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ భారతీయ పరిపాలకులు దేశ సేవకు తమను తాము పూర్తిగా అంకితముచేసుకోవాలనీ అందరు పౌరులవట్లా ఆకలంకమైన నిష్పాక్షికత్వాన్ని పౌరులందరి శ్రేయస్సు కోసము సమానముగా కృషిచేయాలన్న ధ్యాస అలవర్చుకోవాలనీ ఉద్బోధించారు. మన ప్రజాస్వామిక సమాజములో పరిపాలకులకు తగిన శిక్షణ యివ్వడము అన్నది అతి అరూరుగా జరగవలసిన ముఖ్య కర్తవ్యమని డాక్టరు హుస్సేన్ అన్నారు. సువ్యవస్థితమైన సమాజానికి పటిష్ఠమైన సామఖూతిగల రుజు పరిపాలన వెన్నెముకవంటిదని వర్ణించారు.

ఆయన తమ ప్రసంగములో ఇంకా ఇలా అన్నారు:-

విద్యద్వారా కొంత సమాచారము కొన్ని నైపుణ్యాలు కొన్ని వైఖరులు అలవడతాయి. కాని దురదృష్టవశాత్తు విద్యాబోధన కేవలము సమాచారాన్ని అందజేయడానికి మాత్రమే పరిమితము అవుతున్నది. ఒక పెర్సియస్ సామెతఉన్నది. ఒక పాలు సమాచారంతీర్దించుకోవాలంటే పదిపాళ్ళ విజ్ఞానము కావాలి. అన్ని విషయాలను కేవలము సేకరించడమే కాక ఆ సమాచారాన్ని జీవితములో సమస్యాపరిష్కారానికి సవ్యంగా వినియోగించుకోగలిగినవాడే ఆ సమాచార సేకరణ సార్థకము అవుతుంది- చైతన్యవంతమైన సాధనము అవుతుంది.

ప్రజలు, పరిపాలకుల వైఖరులు

మన పరిపాలనా వ్యవస్థపట్ల ప్రజల వైఖరి యింకా అయోమయంగానూ అవసవ్యంగానే వుంది. దీనికి కారణం స్వాతంత్ర్యానికి పూర్వము పరిపాలనా వ్యవస్థ విదేశీయుల చేతులలో ఒక ప్రజాపీడనా సాధనముగా ఉండి వుండడమే. పరిస్థితులు ఇప్పుడు పూర్తిగా మారిపోయినా మన పరిపాలనా వ్యవస్థకు దానివల్ల ఎంతో లెప్ప తగిలింది ప్రస్తుత పరిపాలనా వ్యవస్థకు కూడా పాత అలవాట్లు కొంతవరకు సంక్రమించాయి- తమ చుట్టూ గిరిగీసుకుని ప్రజలకు దూరముగా ఉండడము అన్నది ఈ లక్షణాలలో ఒకటి- ప్రజలవట్ల పాలుభూతి లేకపోవడము అన్నది మరి ఒకటి. బహుశా పూర్వము ఆ పరిపాలనా వ్యవస్థలో వలెనే, ప్రస్తుత వ్యవస్థలో కూడ పూనిక లోపల కొంతవరకు లోపించాయనవచ్చును పరిపాలనా వ్యవస్థను పాతశాలపు కులశాసన మత సంకుచితత్వాలు కూడ ఇంకా వదలలేదు. అటు ప్రజలుకూడా పరిపాలనా వ్యవస్థ పరాయిదన్న భావాన్ని పరిత్యజించ లేకుండా ఉన్నారు. పరిపాలనలో అయిన దానికీ కాని దానికీ లోపాలు ఎన్నడం, పరిపాలకులు అనుకు జరువవలసిన ఉత్తరువులను ఏదో విధముగా ఉల్లంఘించడం అంటే ప్రజలకు ఇంకా మోజుపోలేదు.

పరిపాలనా వ్యవస్థ ప్రజలసొత్తు

కాబట్టి అటు ప్రజల వైఖరి ఇటు పరిపాలకుల వైఖరి రెండూ లోపభూయిష్ఠంగానే ఉన్నాయి. పాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి కొత్తపువ్వులతో కూడిన కొత్త జీవితములో మనము ప్రవేశించాము. పరిపాలనా వ్యవస్థ తమ స్వకీయమైనదని ప్రజాసంకల్పాన్ని, అనుకు జరిపే స్వీయ సాధనమనీ ప్రజలు గుర్తించాలి- ఇక పరిపాలకులు తాము నిజముగా ఆటువంటి పరికర మాత్రులమేనని గుర్తించి ప్రజలకు సేవ చేయడములో తద్వారా వారిని విద్యావంతులని చేయడములో సంతుష్టి గర్వం అనుభవించాలి.

ఈ కర్తవ్యాన్ని మీరు సవ్యంగా నిర్వర్తించాలంటే, అధికారాన్ని చలాయించాలన్న తృష్ణ వదులుకొని, సేవ చేయాలన్న ఆసక్తిని మీరు నిరంతరముగా దీక్షతో పెంపొందించుకోవాలి. దీనిని బట్టి మీపై అధికారులవట్ల, మీ క్రింది ఉద్యోగులవట్ల మీ వైఖరి మారాలి.మీరు మీతోటి ఉద్యోగులను గురించి, ఇతరులకు కబుర్లు కట్టుకథలు చేరవేయడము మానాలి. బహిరంగముగా ముఖాముఖిగా మనస్సు విప్పి మాట్లాడడము నేర్చుకోవాలి. ఇతరులు అలా కట్టుకథలు చేరవేసినప్పుడు వారిని నిషేధించాలి. ఎవరిని ప్రత్యేకంగా అభిమానించకూడదు. స్తోత్రపాఠాలకు చెవిఒగ్గకూడదు ఇటువంటి వైఖరులను అలవరచుకుంటే ఇతరులతో సహకరించి ఇతరుల సహకారాన్ని పొందడానికి వీలు అవుతుంది- ఇకపరిపాలకుల ముఖ్య లక్షణాలలో అధికారపటిమ కలిగి వుండాలి. సరళమైన

ఐరోపా ఉమ్మడి మార్కెట్

బ్రిటన్ సభ్యత్వాన్ని గూర్చి ఊహాగానం

లండన్, జులై 18

వచ్చే సంవత్సరము

నేడు
సా॥ 2-30 గం॥
ప్రత్యేక మ్యాట్నీ.
జల్సా రాయుడు
(తెలుగు)
తా: జగ్గయ్య, జమున, గుమ్మడి.
కమల్ టాకీస్
బాదర్ ఘాట్ హైదరాబాద్.

పశువుల గ్రాసపు అమ్మకము
చౌకరకపు పశువుల గ్రాసము అమ్మకమునకు గలదు.
సంప్రదించండి:
హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
అబిడ్ రోడ్, హైదరాబాద్
టెలిఫోన్ నెంబర్: 85774.

సంయుక్త రజతోత్సవం
24-7-62 మంగళవారము నాడు హైద్రాబాద్-కమల్ టాకీస్ లో జరుగనున్నది.
నేడే చూడండి!
బాబూ మూవీస్ వారి:
మంచి మనసులు

నిర్మాత:- సి. సుందరం.
దర్శకుడు:
ఆదుర్తి సుబ్బారావు.
తా: నాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి. రంగారావు, సూర్యకాంతం.
కమల్ రాజేశ్వర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
—శ్రీ ఫిల్మ్స్ విడుదల.

4 వ మహత్తర వారం
విజయా వారి:
గుండమ్మ కథ
(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.
నిర్మాతలు:
నాగిరెడ్డి మరియు చక్రపాణి.
దర్శకత్వం:
కె. కామేశ్వరరావు బి. ఏ.
ప్రభాత్ - హైద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.
అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.

శ్రీ శారదా ఫిల్మ్స్ లో
నాచ్చుతరగతులనుండి అద్వాన్సుబుకింగ్.
7 వ వారం:
రామా వరంగల్ మోహన్ నిజామాబాద్
—విజయ విడుదల.



హైద్రాబాదు-ఎ

జులై 20 శుక్రవారం

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము: 7-30 పి- ఎస్- లక్ష్మి, 8-00ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి కిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 శాస్త్రీకుల కార్యక్రమము (విజయవాడనుండి కిలే), 1-00 శ్రీసంసార్ (హిందీ), 1-30 పి-ఎ- మపారే: నిశార్, 1-50 తె-వా, 2-30 హైద్రాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ లోకలకు, 7-00 తె-వా, 7-15 గాంధీపథ్ (హిందీ). 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసు నుండి కిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 నాటిక (విజయవాడనుండి కిలే), 9-45 భగీరథ్ కీ బేటీ, 10-15 పి-ఎ-మపారే: నిశార్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

80.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వలె, 12-10 పి- పరస్వతి: వీణ, 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 పి-ఎస్-లక్ష్మి, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 పాఠాలు సావిత్రి దేవి, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎవలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 భక్తి సంగీతము, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రోదయం, 6-35 భక్తి రంజని: (హైదరాబాదునుండి కిలే), 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము, 7-30 హైదరాబాదు వలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 వాద్య సంగీతము, 12-30 శాస్త్రీకుల కార్యక్రమము, 1-00 నందు శ్రీరామమూర్తి, 1-30 బృందగానం, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత కచేరీ (మద్రాసునుండి కిలే), 9-00 ఆం-వా, 9-15 వయొలిన్ పై రాగ ప్రస్తారం, 9-30 అజ్ఞాత యోధులు. చంద్రశేఖర ఆజాద్ నాటిక రచన: ప్రయాగ కోదండ రామశాస్త్రి, 9-45 నందుల శ్రీరామమూర్తి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ రహదార్ల ఉద్యోగులు

జూలై 20 నుండి సమ్మె

నారంభించాలిసిందిగా సంఘం అభ్యర్థన

హైద్రాబాదు జులై 18

జూలై 20 నుండి సమ్మెను ప్రారంభించాలిసిందిగా ఆంధ్రప్రదేశ్ రహదార్ల ఉద్యోగుల సంఘము పిలుపునిచ్చింది.

సదస్సు సంఘ ప్రతినిధివర్గము శనివారాలు, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మీర్ జహాంగీర్ అలీఖాన్ మరియు పలువురి వేతనాల పునః పరిశీలన, సర్వీస్ గ్యారంటీ, ప్రస్తుత మేస్త్రీల భవిష్యత్తు సమస్యలను గూర్చి చర్చలు జరిపింది- కాని లాభం లేకపోగా సమ్మెను ప్రారంభించాలిసిందిగా ఉద్యోగులు కోరబడ్డారు-

సెకండరీ విద్యా విషయాల స్థాయీ సంఘం

సభ్యుల పేర్లు ప్రకటన

న్యూఢిల్లీ, జులై 18

సెకండరీ విద్యావిషయాల స్థాయీ సంఘము సభ్యుల పేర్లను భారత ప్రభుత్వము ప్రకటించింది- ఆ వివరాలు ఇవి: ప్రొఫెసరు జి- సి- ఛటర్జీ అధ్యక్షుడు శ్రీ ఎ-ఇ-టి జాలో యం-పి- డాక్టరు యస్-డి- శర్మ విద్యామంత్రి మధ్యప్రదేశ్ డాక్టర్ డి-యం- సేన్ పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ టి-యస్- టాలాని మహారాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు శ్రీ యస్- నటరాజన్ రాబర్టుసన్ పేట మద్రాసు శ్రీ డి-పి- నాయర్ డైరెక్టరు విద్యావ్యవహారాలు ప్రజాశిక్షణ సంఘము శ్రీ కె- కుడుపిళ్ళజాకబ్ హెడ్మాస్టరు మద్రాసు క్రిస్టియన్ కాలేజీస్కూలు శ్రీ యం- యస్- కపూర్ ప్రిన్సిపాలు విద్యాశిక్షణశాల కర్నాటక విశ్వవిద్యాలయం డాక్టరు పి-డి- శుక్లా డిప్యూటీ విద్యా సలహాదారు కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ కార్యదర్శి.

ఈ సంఘము తొలి సమావేశము 1962 ఆగస్టు 1 వ తేదీన యిక్కడ జరుగుతుంది. సెకండరీవిద్యకు సంబంధించిన విధానాలను కార్యక్రమాలను రూపొందించడములోనేగాక వాటిని అమలు జరపడములో ప్రభుత్వానికి సలహా సహాయాలిస్తుంది.

విశ్వవిద్యాలయ విద్య

స్థాయీ సంఘం నియామకం

న్యూఢిల్లీ, జులై 18

విద్యా వ్యవహారాల కేంద్ర సలహా సంస్థ శాలురు విశ్వవిద్యాలయ విద్యా స్థాయీ సంఘం సభ్యుల పేర్లను భారత ప్రభుత్వం యివాళ ప్రకటించింది. ఇందులో 12 మంది వుంటారు. డాక్టర్ సి. వి. రామస్వామి అయ్యర్ అధ్యక్షులు. ఇతర సభ్యులు ప్రొఫెసర్ యస్. యస్. జోస్, పండిట్ హెచ్- యస్. కుంజ్రూ, శ్రీ సునీతికుమార్ ఛటర్జీ, డాక్టర్ ఎ. ఆర్. వాడియా, డాక్టర్ డి.ఆర్. గాడ్గిల్, ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, ప్రొఫెసర్ యం. ముజీబ్, డాక్టర్ విక్రమ్ శరభాయ్, డాక్టర్ పి. కె. కేల్కర్, ప్రొఫెసర్ యస్- యస్- శ్రీనివాస్, శ్రీమతి మురియల్ వాసి (కార్యదర్శి).

ఈ సంఘం తొలి సమావేశం ఈ నెల 26 న యిక్కడ జరుగుతుంది- విశ్వవిద్యాలయ విద్యా రంగంలో ప్రస్తుత స్థితిగతులను మదింపుచేసి లోగడ నిపుణుల అమలును పరిశీలించి ఉత్పన్నమైన కొత్త సమస్యలను పరిశీలించడం, మారుతున్న అవసరాల దృష్ట్యా విశ్వవిద్యాలయ విద్య ఆశయాలను లక్ష్యాలను రూపొందించడం విశ్వవిద్యాలయ విద్యాభివృద్ధికి పనికి వచ్చేలా, ప్రధాన్యతనిచ్చి నిర్ణయించడం ఈ సంఘం విధులు-

ప్రాంతీయ కోళ్ళ పెంపకం క్షేత్రాలు

హైద్రాబాదు, జులై 18

సరూర్ నగర్, పటన్ చెరూ, సత్తూరు, విశాఖపట్టణాలందు నాలుగు ప్రాంతీయ కోళ్ళ పెంపకం క్షేత్రాలు 1961 మార్చిలో ఏర్పాటు చేయబడినవి. ప్రతి క్షేత్రానికి 25000 కోడిపిల్లలుగూడా సరఫరా చేయబడినవి. ప్రత్యేక జాతులందు నెలకొల్పు కోళ్ళ పెంపక విభాగాలకు కోడిపిల్లలను యీ క్షేత్రాలనుండి సరఫరా చేయాలని ఉద్దేశించబడింది.

పథకం క్రింద గ్రామాలలో యేర్పాటుచేయబడు గ్రామవిభాగాలకు రెండేళ్లపాటు కోళ్ళఆహార పదార్థాలుగూడ సరఫరా చేయబడును. గ్రామవిభాగాలకు అవసరమగు పరికరాలను ప్రాంతీయక్షేత్రాలు సరఫరా చేయుటేగాక కోళ్ళగృహాలను నిర్మించుటకు రు. 500 చొప్పున ప్రతి గ్రామానికి సహాయం చేస్తాయి. కోళ్ళను సశాస్త్రీయపద్ధతుల్లో పెంచుటకు గ్రామస్తులకు యీ క్షేత్రాలలో శిక్షణగూడ యీయబడును. కి చాలాలపాటు సాగు యీశిక్షణకు ప్రతియొకరికి రు. 60 స్టయిఫండు కూడా యీయబడును-

60 బ్లాకులకుతొలిన 200 గ్రామాలలోకోళ్ళపెంపకం కార్యక్రమాన్ని అమలుపరచుటకు 600 మందికి శిక్షణ గరపబడును వీరు 600 చిన్నకోళ్ళ పెంపకం విభాగాలనే ఏర్పాటు చేసి చుట్టుపట్టు గ్రామాలకు డెమానిస్ట్రేషన్ యూనిట్లుగా పనిచేస్తాయి.

లండన్‌లో బంగారం ధర పెరుగుదల

లండన్, జులై 18

లండన్ మార్కెట్‌లో బౌన్సు మేలిమి బంగారం వెల 35.14 డాలర్లకు పెరిగిపోయింది

ఫిబ్రవరి నుండి బంగారు ధర ఇంతగా పెరుగ లేదు.

కేంద్ర ఉమీద్వారి వ్యవహారాల మండలి

న్యూఢిల్లీ, జులై 18

భారత ప్రభుత్వం 1961 ఉమీద్వారి (అప్రెంటిస్‌షిప్పు) చట్టం మేరకు ఒక కేంద్ర మండలిని నెలకొల్పింది. కేంద్ర కార్మిక ఉద్యోగ వ్యవహారాల మంత్రి దీనికి అధ్యక్షులు.

ఈ సంఘంలో 55 మంది సభ్యులుంటారు. అధ్యక్షుడు గానూ, ప్రభుత్వ రంగంలోని యజమానుల ప్రతినిధులు తొమ్మిది మంది, ప్రైవేటు రంగములోని యజమానుల ప్రతినిధులు తొమ్మిది మంది, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు పది మంది, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు 15 మంది, పరిశ్రమలు, కార్మిక వ్యవహారాల నిపుణులు ఆర్గురు వుంటారు. శ్రీ శ్రీ రామ్, ప్రపంచ కార్మిక సంస్థ డైరెక్టరు శ్రీ శ్రీ వి. కె. ఆర్. మేనన్, కర్నల్ యస్. వి. గ్రాంట్, శ్రీ శాలీనాథ్ పాండే (యు. పి.), శ్రీ డబ్ల్యు. వి. తమహాన్, శ్రీ జాగాబాబ్‌టుల్ వులో కలరు.

పశ్చిమ ఇరియన్ సమస్య

బంకర్ ప్రతిపాదనలఆమోదానికి నెదర్లాండ్స్ సంసిద్ధత

న్యూయార్క్, జులై 18

పశ్చిమ ఇరియన్ ప్రజల స్వయము నిర్ణయ హక్కు ఇతర ప్రయోజనాల పరిరక్షణకు తగు హామీ ఇచ్చినట్లయితే బంకర్ ప్రతిపాదనల ఆమోదించడానికి తాము సిద్ధమేనని నెదర్లాండ్ ఇండోనీషియాకు మరో మారు తెల్పింది.

గతశుక్రవారంనాడు వాషింగ్‌టన్ సమీపంలో డచ్ మరియు ఇండోనీషియా ప్రతినిధుల సంప్రదింపులు ప్రారంభమైనవి.

.....

టికెట్లులేని రైల్వే ప్రయాణీకులు

జరిమానాల రూపంలో

రు. 427 వేల ఆదాయం

న్యూఢిల్లీ, జులై 18

1961 సెప్టెంబర్‌లో ఆఖరయిన ఆరునెలలలో వివిధ రైల్వే మండలాలలో 42 వేల మంది టికెట్లు లేకుండా ప్రయాణిస్తుండగా పట్టుబడ్డారు. వీరి నుండి జరిమానారూపంలో రు. 427864 వసూలు చేయబడినవి.

టికెట్లు లేకుండా ప్రయాణించే వారిని నిరోధించడానికై వివిధ రైల్వే జోన్‌లలో 61 స్పెషల్ రైల్వే మేజిస్ట్రేట్లు పనిచేస్తున్నారు. వీరు కాక కొంతమంది ఆనరరీ మేజిస్ట్రేట్లుగూడా పనిచేస్తున్నారు. టికెట్లు లేకుండా ప్రయాణించిన వారి సంఖ్య ఉత్తర రైల్వేలో అధికంగా ఈశాన్యరైల్వేలో అతి తక్కువగా ఉన్నది

పరిశ్రమల స్థాపనకు తీసుకున్న లైసెన్సులు

పునఃపరిశీలనకు ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 18

ప్రైవేటు విభాగంలో పరిశ్రమల స్థాపనకై ఇవ్వబడిన లైసెన్సులభారత ప్రభుత్వం పునః పరిశీలించుతున్నది. ఆయా పరిశ్రమస్థాపనకు తగు చర్యలు తీసుకొనని పారిశ్రామికవేత్తలకు ఇచ్చి పట్టి లైసెన్సుల ప్రభుత్వం రద్దు చేయగలదు.

మూడవ ప్రణాళిక జక్యాలు నిర్ణీత కాలంలో సాధింపబడటానికై ప్రభుత్వం ఇట్టి చర్యకు పూనుకుంటున్నది. కొంతమంది పరిశ్రమల స్థాపనకై లైసెన్సుల తీసుకొని ఫ్యాక్టరీ స్థాపనకై నల్ల నేకరణ విదేశీ సంస్థలతో సాంకేతిక సహకారం, పెట్టుబడి ధన సేకరణకై ఎట్టి చర్యల తీసుకొనలేదని ప్రభుత్వానికి తెలియవచ్చింది. అందువల్ల ప్రభుత్వం ఈ చర్య తీసుకుంటున్నది.

వివేకవర్ధని సాయంకళాశాల విద్యార్థి సంఘ నూతన కార్యవర్గం

హైదరాబాదు, జులై 18

వివేకవర్ధని సాయంకళాశాల విద్యార్థి సంఘ నూతన కార్యవర్గానికి యీ క్రిందివారు ఎన్నికయినారు:

అధ్యక్షు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు సి- సూర్యనారాయణరావు, యం-రవీంద్రరెడ్డి. ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు బి-పి- వర్ధన్, బిషంబర్ దయాళ్ కోశాధికారి శ్రీ ఎన్- గోపాల్. క్రీడల శాఖ కార్యదర్శి శ్రీ డి-వి- సత్యానందరావు, విద్యార్థినుల ప్రతినిధి శ్రీమతి బదురున్నీసాబేగం.

జూలై 2 వ తేదీ సాయంత్రం 3-45 గంటలకు వై. యం. సి. ఏ. హాలులో వివేక నగర్ కాలేజ్ కల్చరల్ అసోసియేషన్ వారు శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ వ్రాసిన "తీర్థశేషులు" నాటకాన్ని కె. సి. ఎ. సహకార్థం ప్రదర్శిస్తారు శ్రీ యం- వెంకటరావు దర్శకత్వంలో ప్రదర్శించబడే ఈ నాటకంలో శ్రీయుతులు కె. శాస్త్రి యం. వెంకటరావు, కుమారి విజయలక్ష్మి ప్రభృతులు పాల్గొంటారు.

చలనచిత్ర నిర్మాణానికి అప్పు

బొంబాయి, జులై 18

చలనచిత్ర ఆర్థికసహాయ సంస్థ లిమిటెడ్ డైరెక్టర్ల మండలి బొంబాయిలోని ఆకాశగంగ సంస్థ భాగస్వాములైన శ్రీయుతులు ఉమేష్ రావు, జ్ఞానదేవ్‌లకు 'ఎవ్వాలిఅఫ్ డివిషన్' అనే హిందీచిత్రనిర్మాణానికి మూడులక్షల ఏభైవేల రూపాయల అప్పు మంజూరుచేసిందని ఆ సంస్థ పత్రికా ప్రకటనలో తెలియజేసింది ఈచిత్రానికి శ్రీజ్ఞాన్ దేవ్ దర్శకత్వం వహిస్తారు.

ఈ అప్పును వాయిదాలలో యిస్తారు వడ్డీపాలుకు శిశాతం. ఈ మొత్తాన్ని త్వరితంగా తిరిగి చెల్లిస్తే యీ సంస్థ నియమావళిలో పేర్కొన్న ప్రకారం, వడ్డీలో కొంత భాగము ముదరాయిస్తారు.

ఇరానియన్ రైల్వే అధికారుల అరెస్టు

అవినీతి ద్రవ్య దుర్వినియోగం ఆరోపణలపై

టెహరాన్, జులై 18

అవినీతి మరియు కొన్నిమిలియన్ స్టెర్లింగ్‌ల ప్రభుత్వధనాన్ని దుర్వినియోగం చేయడంఅనే ఆరోపణలపై ఇరానియన్ స్టేట్ రైల్వేయొక్క ఆరుగురు ఉన్నతోద్యోగులు అరెస్టు చేయబడినారు. మరో 20 మంది పై ఇరానియన్ ప్రభుత్వం కేసుల పెడుతున్నది.

యూరపులో ఆతి పురాతనమైన కోతిమనిషి ప్రాంతం

రుమేనియాలో కనుగొనుట

న్యూఢిల్లీ, జులై 18

రుమేనియా ప్రాంతములో మానవ పరిణామ చరిత్ర-ఇటీవల యేళ్ళలో కనుగొన్న వాటిలో అతిముఖ్యమైనది. రుమేనియా మానవతత్వ పరిశోధనా కేంద్రము శాస్త్రజ్ఞులు ఇప్పుడు పరిశీలిస్తున్నారు. ఓల్టెనియా ప్రాంతములోని బుగుల్టెటి గ్రామములో ఈ పరిశోధన సాగుతుంది. ఓల్టెనియా ప్రాంతీయ మ్యూజియములో రుమేనియా పురాతన్ సంస్థ భూతత్వ విషయముల సంఘము. భూతత్వ భూగోళ సంస్థ సహకారాలతో ఈ పరిశోధన జరుగుతుంది.

పలిచాయా గ్రవున్సిమా అనేచోట ప్రాణికోటి శిథిలాలు కొన్ని ఇటీవల కనపడ్డాయి. ఆరులక్షల సంవత్సరాల కిందట వేట శిబిరం శిథిలాలున్నాయి. యూరపులో ఇంకా పురాతన శిథిలాలు ఇదివరకెన్నడూ కనిపెట్టలేదు. వీటిలో అనేకగజాల జంతు జాలాల ఎముకలూ కోతుల ఎముకలతో తయారు చేసిన పరికరాలూ సాధనాలూ అనేకం ఉన్నాయి —...

జపాన్ మంత్రివర్గ పునర్నిర్మాణం

ఒహిరాకు విదేశాంగ మంత్రిత్వం

టోకియో, జులై 18

జపాను ప్రధాని హయాటో ఇకెడా క్రొత్తమంత్రివర్గాన్ని నేడు ప్రకటించారు. దీనిలో మసాయోషి ఒహిరాస్థానే తెంటారో కొసాకా విదేశాంగ మంత్రిగా నియమింపబడినారు.

జపాను పార్లమెంటు ఎగువ సభకు ఈనెల మొదటి తేదీన జరిగిన ఎన్నికలలో ఇకెడాయొక్క లిబరల్ డెమోక్రాటిక్ పార్టీ అధిక మెజారిటీతో గెలువడమువల్ల ఇట్టి పునర్ నిర్మాణం జరిగినది-

ఈ పార్టీ నాయకుడుగా ఈనెల 14 న తిరిగి హయాటో ఇకెడా ఎన్నికయినారు. క్రొత్త విదేశాంగ మంత్రి ఒహిరా వయస్సు 52 ఏండ్లు.

స్వాతంత్ర్యదినోత్సవఆటలపోటీలు

హైద్రాబాద్, జులై 18

మంథెన యువజన సమితి తరపున గత సంవత్సరము వలె ఈయేడుకూడ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున వివిధ ఆటల పోటీలు జరుపుటకు నిశ్చయించబడినవి. రాజధాని నగరమందు వివిధ కారణములవల్ల నివసించుచున్న మంథెన వాసుల వార్షిక సమ్మేళనమునకు ఈ క్రీడోత్సవములు తోడ్పడగలవని మరియు ఈపోటీలు సుల్తాన్ బజారులో నిర్వహింపబడగలవని, క్రీడా నిర్వాహకసమితి కార్యదర్శి శ్రీ వల్లి నరహరిరావుగారు తెలియజేస్తున్నారు.

మహాంకాళి పూజ

సికింద్రాబాద్, జులై 18

మహాంకాళి దేవాలయ నిర్వాహక వర్గముహారు మరియు మానవ సేవా సమితి కార్యనిర్వాహక వర్గము వారు ఆదివారము 15 వ జులై 1962 ఉదయం 10 గం॥ లకు శ్రీ రంగపాండు గారి అధ్యక్షతన ఆలయ మండపమున సమావేశమై జాతర దినములలో ఆలయమును దర్శించు భక్తులు దేవికి అర్పించు కొబ్బరికాయలను గుడిమండపమున మాత్రమే కొట్టుటకు ఏర్పాటు చేయవలయునని, కావున ప్రజలందరు ఈ నిమిత్తమై సహకార మిచ్చాలని కోరినారు.

కార్యనిర్వాహకశాఖ నుంచి న్యాయశాఖ లేర్పాటు

ఏడు రాష్ట్రాలలో కార్యక్రమం పరిపూర్తి

న్యూఢిల్లీ, జులై 18

కేంద్ర ప్రభుత్వ దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ సేకరించిన సమాచారాన్నిబట్టి ఏడు రాష్ట్రాలలో కార్యనిర్వాహకశాఖ నుంచి న్యాయశాఖను వేరు పరచే కార్యక్రమం పూర్తి అయిందని తెలుస్తున్నది. ఆ ఏడు రాష్ట్రాలు ఇవి. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కేరళ, మహారాష్ట్ర. మద్రాసు, మైసూరు, పశ్చిమ బెంగాలు-

ఇతర రాష్ట్రాలలో ఈ పని ఇంకా పూర్తికాలేదు. అస్సాం ప్రభుత్వం కార్యనిర్వాహక శాఖనుంచి న్యాయశాఖ ఏర్పాటు ప్రతిపాదనల పరిశీలన నిమిత్తం లోగడ ఒక సంఘాన్ని నియమించింది. ఆ సంఘం అందజేసిన నివేదిక ఇంకా ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

బీహార్‌లోని 17 జిల్లాలలో కి 12 జిల్లాలలో ఈ పథకం అమలు పరచబడింది ప్రధ్యప్రదేశ్‌లో ఇట్టిఏర్పాటు అమలుపరచడానికి ఏర్పాట్లు యించుమించు పూర్తిఅయ్యాయి. ఒరిస్సాలోని 18 జిల్లాలలోకి 9 జిల్లాలలో ఈ పథకం అమలుజరిగింది-

పంజాబులోని 19 జిల్లాలలోకి 10 జిల్లాలలో ఈ ఏర్పాటు జరిగింది. పూర్వపు పెప్సూ ప్రాంతంలో ఈ కార్యక్రమం పూర్తిగా అమలు పరిచారు. పూర్వపు పంజాబురాష్ట్రంలోని అయిదు జిల్లాలలో గుర్గాన్, అంబాలా, సిమ్లా, జలంధర్, హోషియార్పూర్‌లలో- కొద్ది మార్పుతో ఈ ఏర్పాటు అమలులోఉన్నది. రాజస్థాన్ ప్రభుత్వం శాసనసంఘం సిఫార్సులను రెండు దశలలో అమలుపరచడానికి నిర్ణయించింది. మొదటిదశను అమలుపరచడం త్వరలోనే పూర్తి అవుతుంది. ఉత్తరప్రదేశ్ లోని 47 జిల్లాలలో ఈ ఏర్పాటు అమలులో ఉన్నది. ఈ రాష్ట్రంలో కుమాన్, ఉత్తరఖండ్ ప్రాంతంలోతప్ప మిగతా అన్నిజిల్లాలలోనూ ఈ కార్యక్రమం అమలుపరచబడింది.

ఆయుర్వేద విద్యాపీఠ పరీక్షా ఫలితాలు

ఆంధ్రప్రాంతము

విజయవాడ, జులై 18

గతమార్చి నెలలో జరిగిన నిఖిలాంధ్ర విద్యాపీఠమువారి పరీక్షలలో ఈ క్రింది నెంబర్లు వారు ఆయా పరీక్షలయందు ఉత్తీర్ణులయిరి

వైద్య విశారద: 537 671-

వైద్య విశారద ప్రథమఖండ పరీక్ష ఉత్తీర్ణులు: 372 388 389 538 674 675 679 774-

ఆయుర్వేద భిషక్ పరీక్ష ఉత్తీర్ణులు: 270 271 272 273 274 386 1109 1271 1273 1274 1275 1276 1277 1278 1279 1282 1283 1284 1285.

ఆయుర్వేద భిషక్ ప్రథమ ఖండ పరీక్ష ఉత్తీర్ణులు: 385 1110 1280 1286 1287 1288 1289 1290 1311 1312 1313 1314 1507 (1272 పొరపాటు) (1281 శారీరరావలెను)-

.....

అల్జీరియా పార్లమెంటు

ఆగస్టు 12న ఎన్నికలు

అల్జీర్స్, జులై 18

అల్జీరియా మొదటి పార్లమెంటును ఆగస్టు 12వ తేదీన ఎన్నుకోవాలని దీనిలో 196 మంది సభ్యులుండాలని పి రి లో 16 గురు యూరోపియన్ లుండాలని అల్జీరియా తాత్కాలిక పాలక వర్గం నిర్ణయించింది-

ఆగస్టు 12వ తేదీన అల్జీరియన్‌లు రెండు ఓట్లు వేస్తారు. ఒకటి పార్లమెంటుకు 196 సభ్యుల ఎన్నుకునేందుకు రెండవది పార్లమెంటు అధికారాల నిర్ణయించేందుకు ఓటు.

ప్రాంతీయ ఓటర్ల పట్టికల ఆధారంగా ఈ ఎన్నికలు జరుగుతవి.

మెసర్స్ కల్యాణసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ ఇంక్ కమీషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, జులై 18
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)		
పాలకుప్పలు బియ్యం	55-00	58-50
గుజ్జలు	61-00	62-00
నెం. 19 నెంబర్లు	54-00	58-00
దొడ్డుబియ్యం	51-00	58-00
గట్కలు	52-00	54-00
వానకాలాలు	57-00	62-00
ఎంగాడు తీగెలు	64-00	67-00
గొట్టెబియ్యం	46-00	47-00
24 నెంబర్లు	65-00	67-00
ఎస్.కె.టి. బియ్యం	64-00	65-00
కొత్తపాలిష్లు	68-00	78-00
పాతపాలిష్లు		
తుమ్మ బియ్యం	59-00	61-00
పచ్చజొన్నలు	39-50	41-00
చట్టిజొన్నలు	38-00	40-50
తెల్లజొన్నలు	48-50	52-00
పసుపు	165-00	170-00
కందులు పెద్దవి	52-00	55-00
కందులు చిన్నవి	50-00	52-50
మినుములు	74-50	80-50
సెనగలు	48-00	49-00
పెసలు	44-00	48-00
ఉలవలు	29-50	30-00
తెల్లం	59-00	61-00
మిరపకాయలు	146-00	280-00
చింతపండు	70-00	105-00
పుల్లిగడ్డ	16-00	18-50
యెల్లిగడ్డ	90-00	100-00
తెల్లనువ్వులు	105-00	120-00
ఆముదాలు	58-00	62-00
ధనియాలు	52-25	60-75
కుసుమలు	57-00	60-00
ఇలాతిపప్పు పెద్దది	100-00	104-00
ఇలాతిపప్పు నం॥ 1		
బన్సి గోధుమలు	61-00	70-00
శర్బతి గోధుమలు	54-00	60-00
పత్తిగింజలు	88-00	88-00
కందిపప్పు పెద్దది	72-00	78-00
కందిపప్పుచిన్నది	50-00	52-50
పెసరపప్పు	54-00	59-50
మినుపపప్పు	105-00	108-00
పెసరపప్పు	68-00	70-00
పట్టునూనె 10 కిలోలు	18-50	
కల్నిపిండి	25-25	

వాషింగ్‌టన్‌కు ఇండోనీషియా ప్రతినిధుల ప్రయాణం

జకార్తా, జులై 18

ఇండోనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో నేతృత్వంలో వాషింగ్టన్‌కు బయలుదేరారు. తన వెంట రక్షణ శాఖ ఉపమంత్రి లెఫ్టినెంట్ జనరల్ హెచ్ యాయత్ గూడా వెళ్ళారు. వీరివెంట పశ్చిమ ఇరియన్ సమస్యపై నెదర్లాండ్ ప్రతినిధులతో సంప్రదిస్తారు.

హైద్రాబాదు జిల్లా పరిషత్తు శిశు స్థాయీ సంఘ సమావేశం

హైద్రాబాదు, జులై 18

హైద్రాబాదు జిల్లా పరిషత్తు శిశు స్థాయీసంఘ సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీ కె. వాసుదేవరావు అధ్యక్షతన నిన్న జరిగింది. పైలట్ ప్రాజెక్టు స్కీం క్రింద యిబ్రహీంపట్నంలో నెలకొల్పబడ్డ పరిశ్రమలలో జరిగినకృషిని స్థాయీసంఘ సభ్యులు సమీక్షించారు.

41 మందికి 1961 - 62 లో వడ్రంగం, కమ్మరి, చర్మ వస్తువుల ఉత్పత్తిలో శిక్షణ యివ్వబడినదని సమీక్షలో తెలుపబడినది.

ఈ పరిశ్రమలలో జరిగిన కృషివల్ల కలిగిన ఫలితాలపట్ల కలెక్టర్ సంతృప్తిని ప్రకటించారు. స్థాయీ సంఘ సమావేశానికి హైద్రాబాదు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ యం ఛోజ్ రెడ్డి హాజరైనారు.

నేడే చూడండి!
ప్యాలెస్
హైద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥
ప్యారడైజ్
సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30 గం.

యం.యం.పిక్చర్స్ వారి
అప్పగింతలు

6 వ సోలో వారం!
ప్రకాష్ పిక్చర్స్:
హరియాలి-ఔర్-రాస్తా
తా: మాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, హెలెన్, ఓంప్రకాష్.
మినర్వా హైద్రాబాద్ ఫోన్: 84472
ఆటలు: 3-00, 6-15, 9-30.
—ఫే



కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీకి వచ్చునిచో రద్దుచేస్తామని శ్రీ నందా

అహ్మదాబాద్, జులై 18

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీకి ఇష్టం లేనిపక్షంలో తాము కాంగ్రెస్ సోషలిస్టుఫోరమును రద్దుచేయగలమని కేంద్ర కార్మిక ప్లానింగ్‌శాఖల మంత్రి గుల్జారీలాల్ నందా నేడు ఇక్కడ తెలిపారు. శ్రీ నందా ఈ ఫోరం స్థాపకులు.

కాంగ్రెస్‌హౌస్‌లో శ్రీ నందా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఈఫోరమ్ ఎ-ఐ-సి-సి-ఆఫీసులోనే పనిచేస్తున్నదని దీని కి కాంగ్రెస్ అధ్యక్షుల ఆశీర్వాదబలం గూడా కలదని సూచించారు. కాంగ్రెస్‌లో ముఖాత్వంప్రబలిందని నిజాయితీపరులగు కాంగ్రెస్ వాదులు గూడా ఒకగ్రూపుగా ఏర్పడక తప్పతంలేదని వీరన్నారు.

సరోజినీనాయుడు పేరిట మహిళల అనాథాశ్రమం

హైదరాబాదులో యేర్పాటుకు సన్నాహాలు

హైదరాబాదు, జులై 18

ప్రముఖ కవియిత్రి కీ.శే. శ్రీమతి సరోజినీనాయుడు పేరిట మహిళల అనాథాశ్రమం నెలకొల్పుటకై యీ క్రింది వారితో కూడిన ఒక ఆశ్రమనిర్వహణ సంఘ మేర్పాటు చేయబడినది.

అధ్యక్షురాలు శ్రీమతి యశోదా బాయి, ఉపాధ్యక్షులు యం. సత్యనారాయణ మూర్తి. ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్. ఎల్. పురుషోత్తంవర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ లక్ష్మణయ్య, కోశాధికారి శ్రీ గోవిందరాం. సంయుక్త కార్యదర్శులు శ్రీమతి సరోజినీబాయి, శ్రీ డి. వెంకటేశ్వరరావు.

—

హైదరాబాద్, జులై 18

బంగారం	126-00
ఆర్నోక్ ఫిన్	126-25
వరను	98-00
వెండి	211-00
వెండి చిల్లర	2-19

ఉత్పత్తిశక్తి, జాతీయ సంపద

పెంపునకు దోహదం చేయాలని సైన్సు పరిశోధకులకు రాష్ట్రపతి సలహా

హైదరాబాద్, జులై 18

భారతదేశంలో వెలకొల్పబడ్డ వివిధ లేబొరేటరీలలో దేశంలోని రాష్ట్రములలో నివసించే వివిధ వర్గాలకు చెందినవారు సహకార దృక్పథంతో సమ్యక్ కృషి సాగించటం గమనార్హమని రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.

హైదరాబాదులోని రీజనల్ రీసెర్చి లేబొరేటరీలో నిన్న సాయంత్రం జరిగిన సంస్థ సిబ్బంది సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ జాతీయ సమైక్యత సాధన జరిగే కృషి యిలాంటి సంస్థలలో ముందు ప్రారంభం కావటము ముదావహమన్నారు.

మన అంతరంగిక బలహీనతలను వినియోగించుకొని విదేశీయులు మనపై పెత్తనం చెలాయించారని రాష్ట్రపతి అన్నారు. లేబొరేటరీలలో యువకులు రిసెర్చి వర్కర్లుగా పనిచేస్తున్నందున అవి శోభాయమానముగా విలసిల్లుచున్నవని ఆయన చెప్పారు. వైజ్ఞానిక రంగంలో కృషి చేసి ప్రగతిని సాధించాలన్న అభిలాష భారత యువకులలో యేర్పడిందని సైన్సులో ఘనవిజయం సాధించాలన్న వుద్దేశంతో ప్రపంచ దేశాలు పోటీపడుతున్నాయని లేబొరేటరీలలో యితరత్రా జరిగే విజ్ఞాన పరిశోధనలలో పొందే ఫలితాలు యిటు దేశ ప్రజలకు కీడుతెచ్చేవి కాకుండా వుండటమవసరమైతేనా వున్నదని రాష్ట్రపతి పేర్కొన్నారు.

శాస్త్రీయ రంగంలో సృజనాత్మకమైన ఫలితాలను సాధించుటకై కృషి చేస్తున్న లేబొరేటరీలలో హైదరాబాదులో ప్రాంతీయ లేబరేటరీ ఒకటని ఆయన చెప్పారు.

దేశంలో వస్తు ఉత్పత్తి శక్తిని, జాతీయ సంపద అభివృద్ధి చేయుటకు తోడ్పడే సత్ఫలితాలను పొందుటకై విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు జరగాలని రాష్ట్రపతి సలహా యిచ్చారు. రాష్ట్రపతి ప్రసంగించుటకు ముందు ఆయనకు లేబొరేటరీ డైరెక్టర్ డా॥ ఎస్. హనన్ స్వాగతం చెప్పారు. రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ లేబొరేటరీలోనివివిధ శాఖలను సందర్శించి అక్కడ జరుగుతున్న కృషినిపరిశీలించారు.

మధ్యప్రదేశ్, రాజస్థాన్ కాంగ్రెస్ వ్యవహారాలు

క్రమశిక్షణ కమిటీ నివేదిక పరిశీలింపగలదు

న్యూఢిల్లీ, జులై 18

కాంగ్రెస్ కార్యవర్గం నియమించిన ఏడుగురు సభ్యుల క్రమశిక్షణ ఉపసంఘం లేదు మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్ కాంగ్రెస్ కమిటీల వ్యవహారాలపై శ్రీ బి. రామకృష్ణరావు ఖండూభాయిదేశాయి సమర్పించిన నివేదికల పరిశీలించి తుది నిర్ణయాలు తీసుకుంటుంది. ఈ కమిటీ మధ్యప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలపై శ్రీ రామకృష్ణారావు నివేదికను ఆమోదించి అక్కడి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం. సి. దేశ్ లేఖరాసు రాజీనామా ఇవ్వవలసినదిగా కోరగలదని భావించబడుతున్నది.

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఆగస్టు 1 వ తేదీన జరుగుతుంది.

చిత్తూరు లోకసభ స్థానం

ఆగస్టు 25 న పోలింగ్

హైదరాబాదు, జులై 18

చిత్తూరు లోకసభ స్థానానికి జరిగే ఉపఎన్నికకు ఆగస్టు 25 వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

ఈ ఉప ఎన్నికలో నామినేషన్‌లకు చివరి తేది జులై 25. స్క్రూటినీ జులై 27, ఉపసంహరణలకు తుది తేది జులై 30, అవసరమైనచో పోలింగ్ ఆగస్టు 25.

ఈనెలాఖరుకు గుల్హాటీ కమీషన్ నివేదిక

మైసూరు ముఖ్యమంత్రి ఆశాభావం

బెంగుళూరు, జులై 18

నదీ జలాల సమాన పంపిణీ సమస్య పరిష్కారమయ్యేవరకూ నదీ బోర్డుల ఏర్పాటును నిలిపి ఉంచాల్సిందిగా కేంద్రాన్ని తాము కోరినట్లు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడు మైసూరు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

గుల్హాటీ కమిషన్ నివేదిక యీ నెలాఖరుకు సిద్ధం కాగలదని ఆశిస్తున్నట్లు కూడా ఆయన అన్నారు.

ఆహార ధాన్యాల నిలువకై గోదాముల నిర్మాణం

న్యూఢిల్లీ, జులై 18

అవసర పరిస్థితులలో వాడడానికై మూడు మిలియన్ టన్నుల ఆహార ధాన్యాన్ని నిలువ చేసేందుకు కేంద్ర ఆహార శాఖ గిడ్డంగి సౌకర్యాల కలిగి ఉన్నది.

గిడ్డంగి సౌకర్యాలు లేకపోవడము ఇప్పుడొక సమస్య కాదు. మూడవ పంచవర్షీయ ప్రణాళిక తొలిసంవత్సరములోఆహార ధాన్యాల నిలువకై గోదాములనిర్మాణం సంతృప్తికరంగా సాగింది. ఒకవేటి కొకవేడు ఎక్కువ గిడ్డంగులు నిర్మింపబడుతున్నవి. ఈప్రణాళిక తొలిసంవత్సరంలో రు. 6 కోట్లతో ఐదు లక్షల టన్నుల ధాన్యం పట్టే గోదాములు నిర్మింపబడినవి. రెండవ ప్రణాళికా కాలంలో లక్ష టన్నుల ధాన్యం పట్టే గిడ్డంగులు నిర్మింపబడినవి. ఇప్పుడుగల ప్రభుత్వ గోదాములలో 1.25 మిలియన్ టన్నుల ధాన్యాన్ని నిలువ చేయవచ్చును.

పర్షియా ప్రధాని రాజీనామా

టెహరాన్, జులై 18

పర్షియాప్రధాని డాక్టర్ అలీఅమినిస్ రాజీనామా ఇచ్చారు. ఈతని స్థానే ఎవరు ప్రధానిగా నియమితులయ్యేది ఇంకా తెలియరాలేదు.

డాక్టర్ అమిని పర్షియా బడ్జెట్‌లోని 25 మిలియన్ పౌండ్లలోరతను పూడ్చడంలో కృతకృత్యం కాలేదు. వారంరోజులపాటు మంత్రివర్గసమావేశం సంప్రదింపులు కొనసాగినా ఒక పరిష్కారానికి రాలేక పోవడము వల్ల పర్షియారాజుకు ఈతనురాజీనామాను అందచేశాడు.

అమీని గత సంవత్సరం మేనెలలో అధికారంలోకి వచ్చాడు.

ఇరాన్ రాజు ఆఫ్గానిస్థాన్ పర్యటన

జులై 26నుండి ఐదురోజులపాటు

టెహరాన్, జులై 18

ఇరాన్ రాజు మహ్మద్ రజాపహల్వి జులై 26 నుండి ఐదు రోజుల పాటు అఫ్గానిస్థాన్‌ను పర్యటిస్తారు.

అఫ్గానిస్థాన్ రాజు మహ్మద్ రజా పహల్వినిఆహ్వానించారు. ఈఅఫ్గానిస్థాన్ పర్యటనలో ఆతని సతీమణి వెంటవెళ్ళడంలేదు.

మధ్యప్రదేశ్‌కు ఎ.ఐ.సి.సి. నుండి 48 వేలు బాకీ

భూపాల్, జులై 18

ఆలిండియా కాంగ్రెసు కమిటీ 1957 నుండి మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి బాకీ ఉన్న రు 48053-50 లు ఇంతవరకూ చెల్లించబడలేదని నేడు మధ్యప్రదేశ్ అసెంబ్లీలో వ్యవసాయ మంత్రి శ్రీ వి. వి. ద్రావిడ్ ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

1957 లో ఇండోర్‌లో ఎ.ఐ.సి.సి. సమావేశాలు జరుపుకున్నప్పుడు ఏర్పాట్ల నిమిత్తం ఒక బుల్‌డోజర్, రోడ్‌రోలర్, ట్రాక్టర్లను మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఎ-ఐ-సి-సి-కి అద్దెకిచ్చినదట- ఎన్నిసార్లు రిమైండర్లు వ్రాసినాఆ అద్దెమొత్తాన్ని ఎ-ఐ-సి-సి- ఇంతవరకూ చెల్లించనేలేదని శ్రీద్రావిడ్ చెప్పారు- ఆద్దె రేట్ల విషయంలో ఎ-ఐ-సి-సి- అక్రమణ తెలిపి ఉన్నదట- బాకీ రాబట్టడానికి తీసుకోదగిన చర్యల విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కూడా ఆయన అన్నారు.

నిరాధారులైన వృద్ధుల శరణాలయం

యాకుత్‌పురాలో యేర్పాటు

హైదరాబాద్, జులై 18

నిరవలంబారములేని అరవైఏండ్లు పైబడ్డ వయోవృద్ధులకు లాభము చేకూర్చుటకై వయోవృద్ధుల గృహమును రాష్ట్రప్రభుత్వము యేర్పాటు చేయ సంకల్పించింది. దీని దృష్ట్యా హైదరాబాదులోని యాకుత్‌పురాలో యీ గృహము రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖచే నెలకొల్పబడినది. దీనిలో రెండు వందలమందికి వసతి కల్పించబడుతుంది. ఈసంస్థలో చేర్చుకొనుటకు అర్హులైన (ఆడమగ) నిరాధారులైన వయోవృద్ధుల పేర్లను సిఫార్సు చేయవలసిందని సాంఘిక సంక్షేమశాఖ ఒక విజ్ఞప్తి చేసింది. ఈహోంలో చేరుటకు సిఫార్సు చేయబడ్డవారికి 20ఏండ్ల వయస్సుగల సన్నిహిత బంధువులు ఉండరాదని విజ్ఞప్తిలో తెలుపబడినది.

సరిహద్దు ప్రాంతాలలో నరుకుల దొంగరవాణా

నిరోధానికయి ప్రత్యేక సిబ్బంది కొనసాగింపు

హైదరాబాదు, జులై 18

రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో నరుకుల దొంగరవాణాను అరికట్టేందుకయి ఆదిలాబాదు, నిజామాబాదు జిల్లాలలో నియమించబడిన సిబ్బంది, 1962జులై మొదటి తేదీ లగాయతు మరో మూడు నెలలపాటు అంటే 1962 సెప్టెంబరు 30వ తేదీ వరకు ఆయా ఉద్యోగాలలో కొనసాగడానికి ప్రభుత్వం మంజూరీ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ నుంచి బొంబాయివంటి దక్షిణ మండలం వెలుపలి ప్రదేశాలకు వడ్లు, బియ్యంనిలువలను దొంగచాటుగా చేరవేయడాన్ని నిరోధించే నిమిత్తం ఈ సిబ్బందిని నియమించడం జరిగింది

దేవరకొండ హైస్కూలు విద్యార్థి కార్యవర్గం

దేవరకొండ, జులై 18

ఈనెల 12వ తేదీన స్థానిక హైస్కూల్ విద్యార్థిసంఘం ఎన్నికలు జరిగినవి అందులో సర్వశ్రీ రఘురామారెడ్డి (అధ్యక్షుడు), వెంకటాద్రి (ప్రధాన కార్యదర్శి), వి. ఆంజయ్య (సాంస్కృతిక కార్యక్రమాల కార్యదర్శి) కె. లింగయ్య (డిబేటింగ్ సొసయిటీస్ కార్యదర్శి)గులాం సమియొద్దీన్ (గేమ్స్ కార్యదర్శి) ఎన్నికయినారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో లేడీ డాక్టర్ కొరత

ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో లేడి డాక్టర్‌ను నియమించాలని యిక్కడి ప్రజలు ప్రభుత్వమునుకోరుచున్నారు.

కొత్త పాఠశాలలు

నిర్బంధవిద్యాపథకముక్రింద దేవరకొండసమితిలో (14) పాఠశాలలు కొత్తగా స్థాపించ బడుతాయని తెలుస్తుంది

ఆగస్టు 12 న కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జులై 18

కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఆగస్టు 12 న ఢిల్లీలో జరుగుతుంది. సమావేశం అతిండా త్వరలో సిద్ధపరుపబడగలదట.

వ్యవసాయోత్పత్తి ప్రణాళికలపై గోష్ఠి

న్యూఢిల్లీలో జులై 28 నుంచి ఆగస్టు 2 వరకు

న్యూఢిల్లీ, జులై 18

వ్యవసాయోత్పత్తి ప్రణాళికల రచన కార్యక్రమాలు వీటికి సంబంధించిన సమస్యలను చర్చించడానికి ఒక గోష్ఠిని యీనెల 28 వ తేదీన యిక్కడ కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రారంభిస్తారు. కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖకుచెందిన ఆర్థిక గణాంకశాఖ డైరెక్టరు కార్యాలయం సహకారంతో వ్యవసాయార్థికశాస్త్రభారతీయ సంఘం యీ గోష్ఠిని ఏర్పాటు చేస్తోంది.

దేశంలో వివిధ ప్రాంతాలలో ప్రత్యేక పరిస్థితులకనుగుణ్యంగా, వ్యవసాయోత్పత్తి పెంపుదల ప్రణాళికలమరూపొందించుకునే విషయాలపై యీ గోష్ఠిలో చర్చలు సాగుతాయి. యీ ప్రణాళికలు తయారు చేసుకోవడానికి అవసరమయిన ఆర్థిక, సాంకేతిక సమాచారం సేకరణను గురించికూడా చర్చిస్తారు.

ఆగస్టు 2 వ తేదీవరకూ జరిగేయీ గోష్ఠిలో ప్రముఖ వ్యవసాయార్థిక శాస్త్రవేత్తలూ,పరిశోధకులూపాల్గొంటారు ఈ గోష్ఠిలో పాల్గొనే ప్రతినిధుల ప్రయోజనార్థం క్షేత్రప్రయోగాలు కూడా యేర్పాటుచేస్తున్నారు. పంజాబు రాష్ట్రంలో లూధియానా జిల్లాలో కొన్ని గ్రామాలలో ఈ నెల 26 వ తేదీ నుంచి 29 వ తేదీ వరకూ యీ ప్రయోగాలు జరుగుతాయి.

ప్యారిస్‌లో భారత ఆర్థిక మంత్రి

పారిస్, జులై 18

నిన్న ఇక్కడికి మూడు రోజుల మజాంపై వచ్చిన భారత ఆర్థిక మంత్రి మురార్జీదేశాయి బ్రిటన్ లార్డ్ ప్రైవీ సీల్ ఎడ్వర్డ్ హీత్‌ను నేటిసాయంత్రం కలుసుకోడమ తలచబడుతున్నది. బ్రిటన్ యూరోపు ఉమ్మడి మార్కెట్‌లో చేరితే బ్రిటన్‌లో భారతీయ వస్త్రములకు మార్కెట్‌ల గూర్చి వీరుభయులూ చర్చించగలరనిభావింపబడుతున్నది

ఎడ్వర్డ్ హీత్ నిన్న సాయంత్రము ఫ్రెంచి విదేశాంగ మంత్రి ఎం. మారిస్ షోవిక్ మార్విల్లిని కలిశారు.

జర్నలిస్టులకు రెండో వేజ్ బోర్డ్ ఏర్పాటు

త్వరలోనే నిర్ణయం జరుగవచ్చునని కేంద్ర సమాచార మంత్రి డా॥ గోపాలరెడ్డి ప్రకటన

(మా విలేఖరి)

హైదరాబాద్, జులై 18

వర్కింగు జర్నలిస్టులకు రెండవవేతననిర్ణాయక సంఘం నెలకొల్పేవిషయాన్ని కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదనీ, అందుకు తమ మంత్రిత్వశాఖకు ఎట్టి అభ్యంతరంలేదనీ, త్వరలోనే నిర్ణయం జరగవచ్చునీ, డాక్టర్ గోపాలరెడ్డి నేడు చెప్పారు.

కేంద్రసమాచారప్రసారమంత్రి డాక్టర్ బెజవాడగోపాలరెడ్డిఈనేడు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ వారి గౌరవార్థం తేనీటి విందుఏర్పాటుచేశారు. వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ వారు కేంద్రమంత్రికి సమర్పించిన మెమొరాండముతో రెండవ వేతనసంఘం పత్రికల వ్యవహారాల సంప్రదింపుల సంఘాల నియామకం సంగతి పేర్కొనబడింది.

పత్రికలకు, ఫిల్మ్‌లకు వేర్వేరు సంప్రదింపుల సంఘాలు ఏర్పాటవుతాయనీ, న్యూస్ ప్రింటు, పెట్రోలు సర్వీసు, ప్రభుత్వ అడ్వర్టైజుమెంట్ల విషయంలో ఆ సలహా సంఘంతో సంప్రతించవచ్చునీ పత్రికల యజమానుల విషయంలో అంగ్ల, దేశభాషా పత్రికలకు 5 స్థానాలు, పత్రికల సంపాదకులకు 5 స్థానాలు యివ్వగలరని యజమానీ సంపాదకుడూ ఒకరేవున్నచోట్ల అట్టివారిని యజమాని హోదాతో సభ్యుడుగా నామినేటు చేసేవిషయం పరిశీలిస్తారనికూడ శ్రీ గోపాలరెడ్డి మెమొరాండంలో అంశాలకు జవాబిస్తూ చెప్పారు. ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల ప్రతినిధులను అయిదుగురిని నియమిస్తుంది. అందువల్ల ఈ సంప్రదింపుల సంఘంలో యజమానుల ప్రతినిధులకే ప్రాధాన్యం వుంటుందేమో అన్న అపోహకు ఆస్కారంలేదు. ఈ పథకానికి సహకార మివ్వవలసిందని ఆయనవర్కింగ్ జర్నలిస్టులను కోరారు. వర్కింగు జర్నలిస్టుల అమోదం లభిస్తే యీ సంప్రదింపుల సంఘం తొలి సమావేశం వచ్చే నెలలోనో లేదా అద్యతన భావిలోనో జరగగలదన్న ఆశను అయన వ్యక్తపరిచారు. సంప్రదింపుల సంఘంలో విద్రోహకవర్గాలు లేకుండున నిర్మాణాత్మమైన దృక్పథాన్ని అనుసరించవలసిందని వర్కింగు జర్నలిస్టుల సమాఖ్యకు శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఒకేవ్యక్తి సంపాదకుడూ, యజమానికూడాఅయివుంటే ఆయనను యజమానిగానే పరిగణిస్తారనీ సంప్రదింపుల సంఘంలో ఆయన ప్రాతినిధ్యాన్ని యజమానులకు ప్రత్యేకించిన కోటాలో భాగముగానే భావిస్తారని ఆయన హామీయిచ్చారు.

ప్రెస్ కౌన్సిల్

పత్రికా వ్యవహారాల సంప్రదింపుల సంఘమూ ప్రెస్ కౌన్సిలూ వేర్వేరు సంఘాలని స్పష్టంచేస్తూ ప్రెస్ కౌన్సిలును యేర్పరచేందుకు ఇబ్బంది వుండబోదని డాక్టర్ గోపాలరెడ్డి చెప్పారు. ఈ బిల్లును రాజ్యసభ యిదివరకే ఆమోదించిందనీ కాని లోకసభలో అది ఆమోదించబడలేదనీ ఆయన అన్నారు. ప్రెస్ కౌన్సిలులో ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వుండదనీ వృత్తి విషయాలను నిర్ణయించడంలో అది స్వచ్ఛంద సంస్థగానే పనిచేసుందనీ డాక్టర్ రెడ్డి చెప్పారు. పత్రికా వ్యవహారాల సంప్రదింపుల సంఘం ఏర్పాటు ప్రాథమికచర్యఅనీ ప్రెస్ కౌన్సిలు స్థాపన కార్యక్రమాన్ని అది త్వరితం చేయగలదనీ మంత్రి తెలియజేశారు

దేశభాషా పత్రికలు

పుటలు-ధరల షెడ్యూలు విషయములో ప్రభుత్వం చేయగలిగింది ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు. దేశభాషా పత్రికల్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం తగుశ్రద్ధవహిస్తుందని ఇందుకై ఇంగ్లీషు పత్రికలకు దేశభాషా పత్రికలకు మధ్యగల ప్రభుత్వ ప్రకటనల అదాయంతేడాను తొలగించాలని భావించబడుతున్నదని ఆయన వివరించారు.

త్వరలోనే హైదరాబాద్ రేడియో కేంద్రం మీడియం వేవ్ ప్రసారశక్తిని 5 కిలోవాట్ల నుండి 50 కిలోవాట్లకు పెంచడం జరుగుతుందని ఒక ప్రశ్నకాయన జవాబిచ్చారు.

ఈ గోష్ఠికి రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ వి. వి. నరసింహారావు కూడా హాజరయ్యారు.

రాష్ట్రకుటుంబ నియంత్రణ సంస్థలు

సిబ్బంది పెంపువల్ల ఖర్చులో సగం కేంద్రం సబ్సిడీ

న్యూఢిల్లీ, జులై 18

రాష్ట్రప్రభుత్వ కుటుంబ నియంత్రణ పరిపాలనా సంస్థలలో సిబ్బందిని పెంచవలసివచ్చునన్న కేంద్ర కుటుంబ నియంత్రణలోర్డు సిఫార్సుపై తమ నిర్ణయాన్ని భారతప్రభుత్వము వివిధ రాష్ట్రప్రభుత్వాలకు తెలియచేసింది ఈ బస్సింది లో ఒక ఆరోగ్యశాఖాధికారి గణాంక శాస్త్రజ్ఞులు లేదా గణాంక శాఖ సహాయకుడు, మరికొంత మంది గుమస్తాలు ఉండాలని నిర్ణయించబడింది. వీరి జీతాలు, అలవెన్సులు ఇవ్వడానికిగాను అయ్యే ఖర్చులో 50 శాతం కేంద్రప్రభుత్వము సబ్సిడీ ఇస్తుంది.

కాశ్మీర్ రాష్ట్రం జాతీయ సమైక్యతా సూచిక

దేశ శ్రేయస్సుకు మించిన భాషా మత ప్రయోజనాలు లేవని శ్రీ మీనన్ ఉద్ఘాటన

చండిగడ్, జులై 18

"దేశంలో హిందూ, సిక్కు, ముస్లిం, క్రైస్తవ రాష్ట్రాలంటూ ఏర్పాటుచేసే పక్షంలో మన అస్తిత్వమే కొనసాగదు. జాతీయ సమైక్యతకు కాశ్మీర్ రాష్ట్రం ఒక సూచిక వంటిది" అని కేంద్ర రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ యిక్కడ పంజాబ్ ప్రభుత్వ సిబ్బంది సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

కాశ్మీర్ విలీనీకరణను వివరిస్తూ శ్రీ మీనన్ తేలు కాశ్మీర్ భారత దేశంలోని ఒక రాష్ట్రమనీ యీ విలీనీకరణ శాశ్వతాలిక ఒప్పందమేమీ కాదనీ అన్నారు. ఒకవేళ కాశ్మీర్ భావించేట్లయితే దానిలోగే లీనమైన 500 సంస్థానాల మాటేమిటి? దేశాన్ని ముక్కలుచేసే పరిస్థితికి మనం అనుమతించేదిలేద నిశ్రీ మీనన్ స్పష్టపరిచారు. కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖ రాజకీయ సరిహద్దుకాదు. ఆర్థికమిత కాశ్మీర్‌నుండి పాకిస్థాన్‌ను వైదొలగుమన్నారు. అలా వైదొలగక మనమీద దాడికు పాకిస్థాన్ ప్రయత్నిస్తూనే వస్తున్నదని ఆయన ప్రస్తావించారు. పాకిస్థాన్‌లో యుద్ధానికి దిగడం మన అభిమతంకాదు. అయితే మన సరిహద్దుల్ని అది ఉల్లంఘిస్తే మాత్రం మన చేతనైనంతగానూ ఎదిరించేది న్యాయం అని శ్రీ మీనన్ ప్రకటించారు. కాశ్మీర్ దురాక్రమణమగూర్చి ప్రస్తావించి దోపిడీకూడా ప్రీమియం ఏర్పాటుచేసేట్లయితే ప్రతివారూ దోపిడీలకు దిగుతారన్నారు.

ఇది మనదేశంలోని ఆత్మీయభావం హృదయాల్లో కలగాలిగాని జాతీయ సమైక్యతమీద ఉపన్యాసాలురచన లూ లాభించవు. వ్యక్తిగత ప్రవర్తనవల్లనే జాతీయ సమైక్యత దృష్టి నిర్ధారించబడుతుందని ఆయన అన్నారు. దేశ శ్రేయస్సుకు మించిన భాషాప్రయోజనంగాని మతప్రయోజనంగాని లేదని ఆయన పేర్కొనగా హర్షధ్వానాలు మిన్నంటాయి.

పార్లమెంటులో జాతీయ వ్యవహారాలు పరిశీలింపబడుతాయి. వేను కేరళ మంత్రి ఎన్నికల్లో పోటీచేయనందుకు కొందరు విమర్శించారు. పార్లమెంటుకు ఎవరు ఎక్కడి నుండి ఎన్నికైనా ఒక్కటే. ప్రతివారూ తాము భారత పౌరులమన్న భావం పెంపొందింపజేయాలి అని ఆయన అన్నారు-

దేశరక్షణ సాయుధదళాల మీదనే ఆధారపడిలేదు- నిజమైన భావనైతిక ఆర్థికాభివృద్ధివైననే దేశరక్షణ ఆధారపడిఉందని శ్రీ మీనన్ ఉద్ఘాటించారు-

లడక్‌లో పరిస్థితి

లడక్‌లో భారత గస్తీ కేంద్రాన్ని చైనా సేనలు ముట్టడించిన పరిస్థితిని ప్రస్తావించి శ్రీ వి- కె- కృష్ణ మీనన్ ఆ ప్రాంత వైసర్గిక స్థితినిబట్టి మనసేనల కన్న చైనా సేనలే అనుకూల స్థితిలో ఉన్నాయనీ అయినా చైనావారి సరిహద్దు ఉల్లంఘనల్ని ఎదుర్కొడానికి వీలున్నన్ని యేర్పాట్లు రక్షణలూ తీసుకుంటున్నామనీ నేఫా ప్రాంతంలో ఇప్పుడు చైనా ఆక్రమిత ప్రాంతం ఏమీ లేదనీ వివరించారు-

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

సికింద్రాబాద్ డివిజన్

టెండర్ నోటీస్

విషయం: 1000 గ్యాలనుల నీటిశక్తిగల వాటర్ ట్యాంకర్‌తో ఒక డీసెల్ లారీ కొనుట.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ యొక్క ఉపయోగమునకు (1) 1000 గ్యాలనులశక్తిగల ట్యాంకర్‌తో ఒక డీసెల్ లారీ (2) ట్యాంకర్ లేకుండా ఒక డీసెల్ లారీ సప్లయికి గాను కనీసపు కొటేషను పంపించగోరుచున్నాము.

1000 గ్యాలనుల శక్తి వాటర్ ట్యాంకర్ స్పెసిఫికేషన్

షెల్‌కు 1/8" ఎమ్.ఎస్. ప్లేటుతయారీ ట్యాంక్ మరియు అంచుల మూతలకు 3/16" ఎమ్.ఎస్. ప్లేటు యాంగిల్ ఐరన్ రింగులతో తగినట్లుగా అమర్చబడి రెండు బఫెల్ ప్లేట్లు ఏర్పాటు చేసియుండి సొరంగం 2½" డయామీటర్ పిల్ వాల్వ్ కలిగివుండవలెను. హెవీ డ్యూటీ స్ప్రింగులు హెవీ డ్యూటీ మెకానైట్ మరియు హాల్స్ స్టీల్ ఛానల్ ఫ్రేమ్ తిరుగుటకు భద్రపరచబడిన గట్టి స్టీడల్ పైన ట్యాంక్ ఏర్పాటు చేసి వుండవలెను.

కొటేషనులను సీల్డు కవరులోవుంచి పైన "వాటర్ ట్యాంకుతో డీసెల్ లారీ సప్లయికి కొటేషన్" అని పేర్కొని అట్టవాటిని 25-7-62 సా॥ 1-00 గం॥ లోపు ఈ డివిజనుకు సంబంధించిన అడిషనల్ సిటీ ఇంజనీర్ యొక్క ఇన్లాస్‌లో వుంచబడిన బాక్సులో వేయవలెను. ఆలస్యంగా వచ్చిన కొటేషనులు పరిశీలించబడవు. పూర్తి వివరములు దిగువ సంతకము చేసిన వారినుండి పనిరోజులలో సా॥ 2-30 నుండి 3-30 మధ్యన పొందవచ్చును. కొటేషనుల తంపు సమయము 21-7-1962 కు బదులు 25-7-62 వరకు పొడిగించనైనది.

అడిషనల్ కమీషనర్ తరపున

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సికింద్రాబాద్ డివిజన్.

ఏ రోడ్డుకైన - ఏ లోడ్‌కైన

సంప్రదించండి:

యూనియన్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని

మాన్యుఫ్యాక్చరర్స్ & ఎక్స్‌పోర్టర్స్

ఫోన్: 71671 | 1112- ఎ. విఠల్‌భాయ్‌పటేల్ రోడ్, బొంబాయి-4. | గ్రామ్స్: నట్సెస్‌ఫుల్.

Edited Printed and Published by N. Narotham Redd M. A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad